APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 05- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 352 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

2 లో..

## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరెన్ కన్నుమూత

- ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

నీలగిరివార్త

ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుది శ్వాస విడిచారు. ఈ విష యాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూ జీ మనల్ని విడిచివెళ్లి పోయారు. నాకు సర్వం

మిగతా 2వ పేజీలో..

# ఫిరాయింపుల చదరంగంలో ప్రశ్నార్ధకమైన నిబద్ధతల పర్వం

- పార్టీలు పక్కనపెడితే అన్ని పార్టీలు అధికార కోసం పడే ఆరాటం
- ఫిరాయింపులకు చెక్ పెట్టాలంటే ప్రజాప్రతినిధులు నైతికత అవసరం
- తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీల మార్పులో ఒక నిబద్ధత
- అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డదారిలో గడ్డికరుస్తున్న పరిస్థితి
- కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆశలు గల్లంతు!
- ఫిరాయింపులకు జైకొట్టిన బీఆర్ఎస్ ఆపరేషన్ ఆకర్ష్ పేరుతొ పాలిటిక్స్!
- జంపింగ్ జపాంగులకు విలీనమనే ముద్దుపేరు తగిలించి సార్ధకత
- అదే ఒరవడిలో కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపుల కొనసాగింపు?



(నీలగిరివార్త - ప్రత్యేక ప్రతినిధి):

ఫిరాయింపులకు చెక్ పెట్టాలంటే పార్టీలు, ప్రజాప్రతినిధులు నైతికతకు కట్టుబడి ఉండాలని సూచిస్తున్నారు. చట్టం కూడా లోటుపాట్లకు తావివ్వకూడదని భావిస్తున్నారు. పార్టీ మారిన మరుక్షణమే అనర్హులు గా మారే విధానం రావాలంటున్నారు కానీ,అధికారంకోసం అక్రమమార్గాల్ని అన్వేషించే పార్టీలు, నాయకులు తమ చిత్తశుద్ధిని కనబరుస్తాయా? అనేదే ప్రధాన ప్రశ్న? ఫిరాయింపులకు చెక్ పెట్టాలంటే పార్టీలు, ప్రజాప్రతినిధులు నైతికతకు కట్టుబడి ఉండాలని సూచిస్తున్నారు. చట్టం కూడా లోటుపాట్లకు తావివ్వకూడదని భావిస్తున్నారు. పార్టీ మారిన మరుక్షణమే అనర్హులు గా మారే విధానం రావాలంటున్నారు కానీ,అధికారంకోసం అక్రమమార్గాల్ని అన్వేషించే పార్టీలు, నాయకులు తమ చిత్తశుద్ధిని కనబరుస్తాయా? అనేదే ప్రధాన ప్రశ్న. అధికారం కోసం గడ్డికరుస్తున్న పరిస్థితి అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డదారిలో గడ్డికరుస్తున్నాయి. ఫిరాయింపులకు ప్రధాన రాజకీయ పార్టీల్లో ఏవీ తక్కువ తినలేదు. స్థాయీభేదాలు పక్కనబెట్టి ఈ ఫిరాయింపుల పర్వం కొనసాగిస్తున్నారని, పార్టీలలో నిజాయతీ లోపం వల్ల ఈ దుష్ట సంప్రదాయానికి ఇటీవల తెరపడే అవకాశం లేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. అధికార చదరంగంలో ఫిరాయింపు లను పావులు కదిపే ఒక ఆటగా మార్చేశారు. రాజకీయ డ్రామాగా తీర్చిదిద్దడంతో ఓటేసిన ప్రజలు అవహేళనకు గురవుతున్న పరిస్థితి

మిగతా 2వ పేజీలో..

# అతి త్వరలో అరెస్ట్ కాబోతున్నా!

- కేసీఆర్ సంచలన ప్రకటన
- అది కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అంటూ ఫైర్!
- మరి కొంతమంది బీఆర్ఎస్ నేతల్ని అరెస్ట్ చేయవచ్చు
- ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు
- కాళేశ్వరంపై దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :

త్వరలోతనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటికి వచ్చిన నేపథ్యంలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. కొంతమంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఈ సమావేశంలో కేసీఆర్ అన్నట్లు తెలుస్తోంది. దాదాపు ఆరు గంటలుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై చర్చిస్తున్నారు. ఈ భేటీలో హరీష్ రావు, కేటీఆర్, జగదీష్ రెడ్డి,

మిగతా 2వ పేజీలో..



## ఎర్రవల్లిలో చండీయాగం

పూజాకార్యక్రమాలు చేపట్టినట్లు సమాచారం

గజ్వేల్ :

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో చండీ యాగం రేపటి నుంచి ప్రారంభం కానుందని ప్రచారం సాగుతోంది. ఈ యాగాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా నిర్వహించ నున్నట్లు తెలుస్తోంది. యాగం కోసం సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారని చెబుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కేసీఆర్‌తో పాటు కేటీఆర్,

మిగతా 2వ పేజీలో..

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

- ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ



హైదరాబాద్- నీలగిరివార్త

ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను

మిగతా 2వ పేజీలో..



## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

మహబూబ్‌నగర్, నీలగిరివార్త:

భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా

మిగతా 2వ పేజీలో..

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

- అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం
- లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం
- అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన




హైదరాబాద్,నీలగిరివార్త

కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ

మిగతా 2వ పేజీలో..




## సృష్టి.. ఫిర్యాదులు అతివృష్టి

- ఫర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం
- పోలీసులకు వరుస ఫిర్యాదులు రాక
- మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు

హైదరాబాద్- నీలగిరివార్త :

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి. పలువురు ఫిర్యాదులు చేస్తూనే

మిగతా 2వ పేజీలో..

# నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

- ఇందిరాభవన్‌గా నామకరణం
- ఫోన్ చేసి అభినందించిన సిఎం
- జాగృతి కవిత ఎవరో తెలియదు
- కవిత బిసి రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య



నల్లగొండ- నీలగిరివార్త

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల

మిగతా 2వ పేజీలో..

# సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి

- ఒక పరిశ్రమ వేస్ట్..మరో పరిశ్రమకు ముడిసరుకు
- విజన్, పీపుల్, నేచర్, - టెక్నాలజీలకు ప్రాధాన్యం
- అభివృద్ధి సూచికలపై చంద్రబాబు సమీక్ష



అమరావతి- నీలగిరివార్త :

ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరకు అయ్యేలా సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలని సిఎం చంద్రబాబు సూచించారు. అత్యుత్తమ సాంకేతికతను పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్పత్తులకు విలువ జోడింపు కీలకమన్న సీఎం.. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం

మిగతా 2వ పేజీలో..



## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

- 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్- నీలగిరివార్త

కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..

మిగతా 2వ పేజీలో..

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

- హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు
- 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ
- లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



హైదరాబాద్ - నీలగిరివార్త

లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు-చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

## సోరెన్ మృతిపట్ల కేసీఆర్ సంతాపం

- కుమారుడు, ప్రస్తుత సీఎం హేమంత్ సోరెన్‌ను ఫోన్‌లో పరామర్శ
- ఉద్యమసందర్భంగా శిబూసోరెన్‌తో అనుబంధాన్ని పంచుకున్న కేసీఆర్



**(ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త) :** జార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఅర్ సంతాపం తెలియజేశారు శిబూ సోరెన్ కుమారుడు ప్రస్తుత సీఎం హేమంత్ సోరెన్ ను ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా శిబూ సోరెన్ తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని హేమంత్ సోరెన్‌తో కేసీఆర్ పంచుకొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమానికి శిబూ సోరెన్ అందించిన అపూర్వ సహకారాన్ని ఎప్పటికీ మరిచి పోలేమనికేసీఆర్ గుర్తుచేసుకున్నారు. శిబూ సోరెన్ తో సుదీర్ఘకాలం పాటు తనకున్న ఉద్యమ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్న కేసీఆర్ హేమంత్ సోరెన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 14 ఏళ్లపాటు సాగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో శిబూ సోరెన్ ఆది నుంచి అపూర్వ సహకారాన్ని అందించారని, స్వరాష్ట్ర కల సాకారమయ్యే వరకూ అడుగడుగునా అండగా నిలిచారని ఉద్యమ జ్ఞాపకాలను కేసీఆర్ హేమంత్ సోరెన్‌తో పంచుకున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు శిబూ సోరెన్ అంత్యక్రియల కు హాజరయ్యేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మిని పార్టీ తరఫున గౌరవ సూచకంగా పంపిస్తున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

## నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

మొదటిపేజీ తరువాయి..

నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు. కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఏపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

## సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి

మొదటిపేజీ తరువాయి..

చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టు-కోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ఉండాలన్నారు. పథకాలతో పాటు- వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధాన అంశమన్నారు. జీఎస్డీపీ వృద్ధి చెందితేనే ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందించగలమని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు.

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

## జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరెన్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

కోల్పోయినట్టుగా ఉంది‘ అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ-కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు- చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే ఢిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది.

## ఫిరాయింపుల చదరంగంలో ప్రశ్నార్థకమైన నిబద్ధతల పర్వం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణసాధన కోసం అనేక మంది నాయకులు, ప్రజాప్రతినిధులు అప్పటి వరకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలను కాలదన్ని ఉద్యమపార్టీగా చెప్పుకున్న టీఆర్ఎస్‌లో (తదుపరి బీఆర్ఎస్) చేరారు. ఉద్యమసమయంలో ఎమ్మెల్యేల పదవులను త్యజిస్తూ పదేపదే ఉప ఎన్నికలకు సిద్ధమైన సందర్భంలో ఈ ఫిరాయింపుల నైతికతపైన విస్తృత చర్చ సాగింది. బీఆరెస్ నాయకత్వం రాజకీయ కమిట్‌మెంట్‌కు ప్రాధాన్యం ఇస్తున్నదని భావించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా తొలిసారి గెలిచిన డాక్టర్ రాజయ్యలాంటివారు అధికార పార్టీని వీడి బీఆరెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం గొప్ప విషయంగా చర్చసాగింది.తర్వాత ఉప ఎన్నికల్లో పోటీపడ్డారు. ఆ ఎన్నిక సందర్భంగా రాజయ్య ఎదురీదినా చివరికి విజయం సాధించారు. ఈ విలువల విధానం కొనసాగుతుందని పలువురు ఆశించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకొన్నారు. దీనిపై నాడు టీఆరెస్ తీవ్రంగా ఆక్షేపించింది ఈ సమయంలో వైఎస్ పైన పలువురు రాజకీయవాదులు, ఉద్యమ శ్రేయోభిలాషులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యే లకు తర్వాత కాలంలో రాజకీయ భవిష్యత్తు లేకుండా చేశారు. దాదాపు వీరిలో అందరూ ఇప్పుడు జీవించిలేకపోవడం యాదృచ్ఛికం.

### కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆశలు గల్లంతు!

కొత్తగా ఏర్పాడిన తెలంగాణ రాష్ట్రం లోనూ పాత రోత రాజకీయమే కొనసాగడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక ప్రజాపోరాటాలకు,చైతన్యానికి ప్రతీకగా చెప్పుకొంటూ, సుదీర్ఘ ఉద్యమం ద్వారా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనైనా విలువలతో కూడిన రాజకీయానికి కనీస పాదులు పడుతాయని ఆశించారు. ప్రజాస్వామిక, పార్టీ కట్టుబాటు విధానాలతో రాజకీయాలు ఉన్నంతంగా సాగేందుకు పునాదులు పడతాయని పలువురు ప్రజాస్వామిక ప్రియులు అభిలషించారు. కొత్త విధానాలకు, కనీస విలువలకు తెలంగాణ రాష్ట్రం, దేశానికి ప్రమాణానికంగా నిలుస్తుందనే ఆశ తొలి నాళ్లలోనే నీరుగారిపోయింది. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ పార్టీ ఎమ్మెల్యేలకు నాటి వైఎస్ ప్రభుత్వం వల వేసినప్పుడు అనుభవించిన రాజకీయ అవస్థ టీఆర్ఎస్ పార్టీ మర్చిపోయేది కాదు.ఆ అనుభవం లో ఉన్నందున కేసీఆర్ ఆ తప్పుడు పద్ధతికి తెరతీయరనే ఒక గట్టి అభిప్రాయముండేది. కానీ, అధికారం వచ్చేంత వరకే నీతులు, విలువల మాటలని కేసీఆర్ మరోమారు నిరూపించారు. తమది ఫక్తు రాజకీయ పార్టీగా ప్రకటించుకుని, మిగిలిన పార్టీల విధానమేనని తేల్చిచెప్పారు.

### జంపింగ్ జపాంగులకు విలీనమనే ముద్దుపేరు

దీంతో ఫక్తు రాజకీయ పార్టీ గూఢార్థం తేలిపోయింది. ఈ ఫిరాయింపుల కోసం ప్రత్యేకంగా అప్పటి మంత్రి హరీశ్ రావును కేటాయించారు. ఈ పనిచేయడంలో కళాత్మకంగా వ్యవహరిస్తున్నారని ఆయనకు గొప్ప కితాబునిస్తూ ఆపరేషన్ ఆకర్ష్ అంటూ జంపింగ్ పాలిటిక్సు ప్రారంభించారు. అప్పుడే కొత్త రాష్ట్రంలో పాత రోత తప్పదనే చర్చ ప్రారంభమైంది. తొలిసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలు సాగుతున్నాయని, దీనిని అడ్డుకోవడానికి ఈ ఫిరాయింపులు సాగుతున్నాయని కొందరు రాజముద్ర వేశారు. రెండవసారి అధికారం చేజిక్కగానే కేసీఆర్ రంగు బహిరంగమైంది. తర్వాత పట్టపగ్గాలు లేకుండా పోయాయి. కావాల్సినంత మెజార్టీ ఉన్నా ప్రతిపక్ష పార్టీ అనేది ఉండకూడదనే ఏకపక్ష, ఆధిపత్య విధానాలు అవలంబించడంతో కేసీఆర్ తీరు, టీఆర్ఎస్ విధానం తేటతెల్లమై పోయాయి. కాకుంటే ఈ జంపింగ్ జాపాంగులకు విలీనమనే ముద్దుపేరు తగిలించేందుకు చెమటోడ్చారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ఏకపక్ష విధానాలు సాగుతున్నప్పటికీ ఉప ఎన్నికల్లో వరుస విజయాలు సాధిస్తున్నా నైతికత కోసం కూడా పార్టీ ఫిరాయించిన ఏ ఎమ్మెల్యే తమ పదవులకు రాజీనామా చేయకపోవడం గమనార్హం.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపార్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేడ్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

## కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## అతి త్వరలో అరెస్ట్ కాబోతున్నా!

మొదటిపేజీ తరువాయి..

నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

### అది కాంగ్రెస్ కమిషన్ అంటూ ఫైర్!

ఈ సందర్భంగాకేసీఆర్ మాట్లాడుతూ అది కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అంటూ ఫైర్ అయ్యారు. ఈ కమిషన్ రిపోర్ట్ ఊహించిందేనని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదు అన్నవాడు అజ్ఞాని అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రయోజనాలు ఏంటో తెలంగాణ ప్రజలకు వివరించాలని సూచించారు కాళేశ్వరం రిపోర్ట్ పై కేబినెట్ లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని అన్నారు.

## ఎర్రవల్లిలో చండీయాగం

మొదటిపేజీ తరువాయి..

హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ చండీ యాగం మూడు రోజుల పాటు కొనసాగనుంది. మంగళవారం నుంచి అధికారికంగా యాగం ప్రారంభమవుతుందని అంటున్నారు. ఒకవైపు యాగం ఏర్పాట్లు- జరుగుతుండగానే, ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపైనే ప్రధానంగా చర్చలు జరిగినట్లు సమాచారం. యాగంతో పాటు రాజకీయపరమైన కీలక చర్చలు కూడా ఫామ్‌హౌస్‌లో కొనసాగాయిన, ప్రధానంగా కాళేశ్వరంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారని తెలుస్తోంది.

## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు-వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. ‘ఇది బాధతో కూడిన రాజీనామా - కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

## సృష్టి.. ఫిర్యాదులు అతివృష్టి

మొదటిపేజీ తరువాయి..

ఉన్నారు. ఈ క్రమంలో ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్‌లు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా.విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు- ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ఇనాం భూముల సమస్యలను పరిష్కరించాలి

## సమాచార హక్కు చట్టం అధ్యక్షులు పాటూరి రమణ

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



ఇనాం భూముల సమస్యలు పరిష్కరించాలని వైసీపీ పార్టీ తరఫున సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షులు పాటూరి రమణ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజుల కాలంలో సర్వీస్ ఇనాం భూములు సాకలి, మంగళ, వడ్రంగి, బ్రాహ్మణ భూములకు స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయినా శాశ్వత హక్కులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. 1895 సంవత్సరం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కోనేరు రంగారావుతో ఒక కమిటీ సిఫార్సు చేసారు. ఆ కమిటీ ద్వారా ఇనాం రద్దు చేసి రైతు వారి పట్టా మంజూరు చెయ్యాలని జిల్లా ఇనాం డిప్యూట్ తహసీల్దార్ నియమించి అందులో రెవెన్యూ సిబ్బంది. తహసిల్దార్, డిప్యూట్ తహసీల్దార్, ఆర్ ఐ, వీఆర్వో, వీఆర్ఏ లను సభ్యులుగా చేర్చుతూ, ఇనాం రైతు వారి పట్టా కోసం రైతు దరఖాస్తు చేస్తూ ఫారం 6, ఫారం 8. దండోరా సర్టిఫికెట్ సుమారు 90 రోజుల్లోగా ఆ రైతుకి ఇనాం రద్దు చేసి రైతు వారి పట్టా మంజూరు చేయాలని, ఇనాం నుండి రైతు దారి పట్టా మార్పు చేయాలని. ఒక జి ఓ పాస్ చేసారన్నారు. చీడికాడ మండలం, మంచాల గ్రామానికి చెందిన పాటూరి రమణ 2010 లో ఇనాం భూమికి దరఖాస్తు చేసి ఆ విధంగా దఖలు పడిన 13 ఎకరాల భూమిని తన కుటుంబ సభ్యులు పేరున ఇనాం రద్దు చేసి రైతు వారి పట్టా పొంధారన్నారు. తక్షణమే ఆ భూమికి ప్రభుత్వం ద్వారా పట్టాదారు పాస్ బుక్ పొందుయున్నారనీ. ఈ మధ్య కాలంలో కూటమి ప్రభుత్వం ఈ ఇనాం భూములు అన్నీ ఒక సంవత్సరం క్రితం ఆ భూములును హోల్డ్ లో పెట్టి ఇంత వరకు రైతుకి ఎటువంటి ఎంక్వయిరీ చేయకుండా, భూములపై రిజిస్ట్రేషన్, బ్యాంకు తనఖాలు అవ్వకుండా నిలిపి వేశారన్నారు. గత ప్రభుత్వం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమగ్ర భూమి సర్వే పెట్టి గ్రామాల్లో 50 శాతం పూర్తి చేసి ప్రభుత్వం భూములు, డి ఫారం పట్టా, సీలింగ్, గయాలు, ఇనాం భూములకు 20 సంవత్సరాల సాగు అనుభవంలో ఉన్న భూములకి జిరాయితీ భూముగా మర్చి పాస్ బుక్ మంజూరు చేసి రైతులకి ఎంతో మేలు చేసారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ భూములని హోల్డ్ లో పెట్టి రైతులకు సంవత్సరం నుండి ఎటువంటి హక్కు లేకుండా ఇబ్బంది పెడుతున్నారనీ. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఈ సమస్యను తక్షణమే రైతులకి పట్టాదారు పాస్ బుక్ మంజూరు చేయాలని కోరారు.

# జనసేన కార్యవర్గ సభ్యులకు ఒకరోజు శిక్షణ

**వడ్డాది/చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులకు, మండల కార్యవర్గ సభ్యులకు పలు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. సుమారు 6 గంటల పాటు పార్టీ పటిష్టత , నాయకత్వ బలోపేతం కోసం సుధీర్ఘంగా జరిగిన ఈ తరగతుల్లో విశ్లేషణాత్మక సమగ్రంగా చర్చించారు. చోడవరం జనసేన పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులకు మండల కార్యవర్గ సభ్యులకు పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు అధ్యక్షతన రాజకీయ శిక్షణ కార్యక్రమం సోమవారం వడ్డాది గ్రామంలో నిర్వించారు. ఈ కార్యక్రమంలో సుమారు 6 గంటల పాటు పార్టీ పటిష్టత , నాయకత్వ బలోపేతం కోసం సుధీర్ఘంగా విశ్లేషణాత్మక సమగ్ర చర్చలు జరిగాయి. గ్రామ స్థాయిలో నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని అధిగమించడం అలాగే కార్యకర్తలకు అండగా నిలబడడం లాంటి పలు విష యాలపై లోతుగా చర్చించారు. చోడవరం నియోజకవర్గ ప్రజలకు సంబంధించి, అభివృద్ధికి సంబంధించి భవిష్యత్తులో ఎలా పని చేయాలనే విషయంతో పాటు కూటమి పార్టీలతో సమన్వయము చేసు కుని ప్రజా పక్షాన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా జనసేన పార్టీ నాయకులు అనుసరించాల్సిన విధివిధానాలు, ఈ క్రమంలో నాయకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా తరగతులు జనసేన పార్టీలో మన జిల్లాలో నిర్వహించడం తొలిసారని ఈ సందర్భంగా చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజుకు అభినందనలు తెలియజేస్తున్నాన నన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అందరూ నాయకత్వ లక్షణాలని మరింత పెంచుకొని ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు మేలు చేసే విధంగా రాజకీయాలు చేయాలన్నారు . జనసేన పార్టీ యువతరంతో నిండి ఉంది కాబట్టి స్వచ్ఛమైన రాజకీయ ఆకాంక్షలతో ఉంటారు కాబట్టి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే కీర్తి ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఈ క్రమంలో పదవులు వస్తూ ఉంటాయని ఆ పదవుల్ని ఒక బాధ్యతగా తీసుకొని పదవి గౌరవంతో పాటు చోడవరం నియోజవర్గానికి గౌరవం తీసుకొచ్చే క్రమంలో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివివిఎస్ రాజు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చోడవరం నియోజవర్గం లో జనసైనికులు వీర మహిళలు ఎంతో స్వచ్ఛందంగా అలు పెరగని పోరాటం చేస్తూ వచ్చారని, ఎటువంటి విషయంలో కూడా రాజీ పడకుండా పనిచేసారని గత వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు.

ఇప్పుడు మనం అధికార పక్షములో ఉన్నాం కాబట్టి మనం ప్రవర్తించవలసిన విధివిధానాలను ఎప్పటికప్పుడు బేరీజు చేసుకుని కూటమి పార్టీలతో కలసి పని చెయ్యాలని అన్నారు. అలాగే నాయకత్వం అనేది వ్యక్తిగతంగా ప్రేరణతో రావాలని, పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప నాయకులను చూసి మనం ప్రేరణ పొందాలని, కేవలం పదవుల కోసం, సొంత పనుల కోసం రాజకీయాల్లో కొనసాగడం అనేది సమంజసం కాదని, వ్యక్తిగత గౌరవం కోసం సమాజ అభివృద్ధి కోసం నాయకత్వ లక్షణాలను అలవారచుకోవాలని , ఈ క్రమంలో చోడవరం జనసేన పార్టీ అద్భుతంగా పని చేస్తుందని, దీనికి ఇక్కడ ఉన్న నాయకులు అందరూ కలసి పని చెయ్యడం కారణం , అని భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా మన పార్టీ గెలుపొందే విధంగా గెలిచి ప్రజల మన్ననలు పొందాలన్నారు.

ఈ క్రమంలో పనిచేసేటప్పుడు ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని ప్రతి సవాల్ ని ఒక ఛాలెంజ్గా తీసుకుని దాన్ని అధిగమించి తద్వారా వచ్చే అనుభవంతో మన ప్రాంత అభివృద్ధికి పనిచేయాలని ఈ క్రమంలో మీ అందరికీ నేను అందు బాటులో నిరంతరం ఉంటారని తెలియ జేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ నాయకుల విజయానికి విజ యానికి నా సర్వశక్తులు ఒడ్డుతానన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల కమిటీల సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తాము పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీలో పని చేయడాన్ని గర్వంగా భావిస్తున్నామని, దశాబ్ద కాలంగా ఎటు వంటి పొరపాట్లు తప్పొప్పులు లేకుండా పనిచేస్తూ వచ్చామని భవిష్యత్తులో కూడా ఎప్పటికప్పుడు తమ నాయకత్వాన్ని పెంచుకుంటూ చోడవరం అభివృద్ధి కోసం నిరంతర పనిచేస్తామని ఈ క్రమంలో తమకు ఎప్పటికప్పుడు అండగా నిలిస్తున్న పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు కి శు భాకాంక్షలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీర మహిళ నాయకురాళ్లు మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో ఉండడమనేది ఒక ఛాలెంజ్ గానే ఉంటుందని కానీ తమకు జనసేన పార్టీలో అత్యంత గౌరవం ఇస్తూ వస్తున్నారని ఈ గౌరవమైన ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళ్తా మన్నారు. కార్యక్రం ముగింపులో రావి కమతం మండల కార్యదర్శి కోన రమణ పాడిన పాట " పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా " మంచి ఉత్సాహాన్ని కలిగించింది. ఈ కార్య క్రమంలో నియోజకవర్గానికి సంబంధించిన గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు, సర్పంచులు, సీనియర్ నాయకులు, వీర మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

మా తల్లి తండ్రులకు ఐదుగురు కూతుర్లు...నేను ఐదవ కూతుర్ని. చాలా సార్లు బాధపడ్డాను కూడా నేను కూడా ఎందుకు మహిళగా పుట్టాను అని కానీ ఈ రోజు జనసేన వీరమహిళ విభాగం వల్లనే నాకు వీర మహిళ విభాగానికి అధ్యక్షత వహించే అవకాశం వచ్చింది కదా అని మహిళగా ఉన్నందుకు గర్విస్తున్నాను. నా దృష్టిలో రాజకీయం అంటే సేవ చేయడమే. అలాగే నాకు రాజకీయాల్లోకి రావడానికి కారణం ఆయన ముగ్గురు వ్యక్తులు పవన్ కళ్యాణ్ , రాజు అలాగే నన్ను ఎంత గానో ప్రోత్సహించే మా భర్త నాయుడు కి రుణ పడి ఉంటాను. నందవరపు రమాదేవి , చోడవరం వీరమహిళ అధ్యక్షురాలు అన్నారు.



# వారి కృషి యువత భవిష్యత్తుకు పునాది

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఇరువురు సర్పంచులు చేసిన కృషి నేడు గ్రామంలోని యువత భవిష్యత్తుకు పునాదిలా మారింది. దీంతో యువకులు ఆ సర్పంచ్లను ఘనంగా సత్కరించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని ఖండిపల్లి, మై చర్లపాలెం పంచాయతీల్లో యువతకు గ్రంథాలయం లేక అనేక ఇబ్బందులు పడేవారు. చదువు పూర్తయిన అనంతరం కాంపిటేటివ్ కోర్సులకు ప్రిపేర్ అయ్యేందుకు సైతం చోడవరం వెళ్లాల్సిన దుస్థితి నెలకుంది. దీంతో అనేకమంది యువకులు విద్యాభ్యాసం పూర్తయిన అనంతరం గ్రామానికి పరిమితమయ్యేవారు. ఇది గమనించిన ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు భవాని గణపతి, రాజశేఖర్ లు రెండు గ్రామాలకు కలిపి గ్రంథాలయం ఏర్పాటు చేయించాలని కృషి చేశారు. విశాఖపట్నంలోని పి బి ఎల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సమస్త ప్రతినిధులను సంప్రదించి గ్రామంలో గత ఏడాది లైబ్రరీ ఏర్పాటు చేయించారు. దీంతో నిరుద్యోగులు యువకులు, గ్రంథాలయాన్ని సద్వినియోగపరుచుకొని కాంపిటీటివ్ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు. ఇదేవిధంగా సిద్ధమైన నలుగురు నిరుద్యోగులు ఏపీఎస్పీ ,సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైయ్యారు. ఖండి పల్లి గ్రామానికి చెందిన చప్పగడ్డి చంద్రరావు సివిల్ కానిస్టేబుల్,చప్పగడ్డి గణేష్ ఏపీఎస్పీ కానిస్టేబుల్, కడిమి జనార్దన్ సివిల్ కానిస్టేబుల్, వేపాడ రాజుబాబు ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా ,లక్ష్మీపురం గ్రామం నుండి పెద్దాడ రాము ఈస్ట్ గోదావరి సెక్షన్ కి సివిల్ కానిస్టేబుల్,ఇల్లపు నూకరాజు వైజాగ్ రూరల్ సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. గ్రంథాలయంలో పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాల్లో ఎంపికవడంతో వారి వారి కుటుంబీకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే తమ భవిష్యత్తుకు పునాదులు వేసేందుకు కృషిచేసినరెండు గ్రామాల సర్పంచ్ లు భవాని గణపతి, రాజ శేఖర్ కలసి గ్రామాలలో లైబ్రరీ స్థాపించి ఎందరో నిరుద్యోగ యువకులు ను ఉద్యోగాలు పొందే విదంగా సహకరి%శీ%చెందుకు సంస్థ ను పరిచయం చేసి సహకరించిన సర్పంచ్లను సోమవారం ఘనంగా సత్కరించారు.

# జాతీయ స్థాయి తైక్వాండో క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ నెల 25 నుండి 28 వరకు విజయవాడ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన10 వ ఓపెన్ జాతీయ స్థాయి తైక్వాండో క్యోరుగి, పూమ్ సేజరుగు పోటిల్లో విజేతలను చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు అభినందించారు. ఉమ్మడి విశాఖ జిల్లా క్రీడాకారులు బంగారు ,రజతం, కాంస్య పతకాలు సాధించారు. చోడవరం కు చెందిన క్రీడాకారులు చుక్కల లాస్య 1 బంగారు,1రజతం , యమ్ రవి చంద్ర బంగారు ,రజతం యమ్ శరణ్య 2 రజతం పతకాలు,జి వి శసి వర్ధన్ కుమార్, యన్ రిషితాంజాలి,బి పార్నిక అరోహి 2 కాంస్య , యన్ కేశవర్ధన్,వి ఇషిత శారదా,షేక్ సభీన ఆజ్మీ లు కాంస్య పతకాలు సాధించారు. క్యోరుగి, పూమ్ సే లొ పతకాలు సాధించిన క్రీడాకారులను, సీనియర్ కోచ్ కె ప్రదీప్ కుమార్, కోచ్ శేఖర్ లను క్యాంప్ కార్యాలయంలోఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ, ఉపాధ్యాయలు బి వి కిషోర్, సింహాచలం,రాము, కోచ్ లు అగ్రెపు శ్రీను, మహేష్, దేవర అప్పలరాజు లు , క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా వాసవి జోన్ సోషల్ మీట్

**మాడుగుల నీలగిరి వార్త ప్రతినిధి**

మాడుగుల లో ఆదివారం రాత్రి వాసవి క్లబ్ జోన్ సోషల్ మీట్ ఘనంగా నిర్వహించారు. జోన్ చైర్ పర్సన్ పుట్ట మాధవి స్వగృహం లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధికారి వై పరమేశ్వరరావు అంతర్జాతీయ స్థాయిలో వాసవి క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా ఆగస్టు నెలలో వికేఎస్పీకి ప్రత్యేక అవకాశం కల్పించారని సభ్యులందరూ వినియోగించుకోవాలని కోరారు. జోన్ చైర్పర్సన్ మాధవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వనిత క్లబ్ అధ్యక్షురాలు పి రాధిక అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల వాసవి క్లబ్ అధ్యక్షులు కే రమేష్, కింతలి గాదిరాయి సంఘ అధ్యక్షులు కే గున్నయ్య శెట్టి, ఏం కోడూరు సంఘ అధ్యక్షులు మేడిశెట్టి రమణ బాబు, పాడేరు హిల్స్ వనిత మోదమాంబ క్లబ్ అధ్యక్షురాలు శ్రీనాథ్ మని తదితరులు గడిచిన ఆరుమాసాలలో ఆయ సంఘంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు ఈ సందర్భంగా జిల్లా అధికారికి బ్యానర్ ప్రజెంటేషన్ చేయగా వారందరినీ అభినందించి అవార్డులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్పర్సన్ పి నానాజీ, జోన్ వన్ చైర్ పర్సన్ ఎస్ అప్పారావు తదితరులు కూడా పాల్గొనగా వారిని కూడా సత్కరించే అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పరమేశ్వర రావును సాలువతో సత్కరించి జ్ఞాపికలు బహుమతులు అందజేశారు. అలాగే జోన్ చైర్ పర్సన్ పుట్టా మాధవి శ్రీనివాస్ దంపతులను కూడా వివిధ క్లబ్ ల వారు సత్కరించారు. ఈ సందర్భంగా లక్కీ ఏర్పాటుచేసి పలువురికి బహుమతులు అందజేశారు. అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు పిలుపుమేరకు 108 సార్లు వాసవి గాయత్రి నామాన్ని సభ్యులందరూ ముక్తకంఠంగా పటించారు.






# పిబిఎల్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ కు అభినందనలు తెలిపిన యువత

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



నిరుద్యోగులు చిరుద్యోగులకు గ్రామస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ ఉపాధి బాట వేస్తున్న పిబీఎల్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేష్ కు మైచర్లపాలెం లక్ష్మీపురం ఖండేపల్లి గ్రామాలకు చెందిన యువత అభినందనలు తెలియజేశారు. చోడవరంకు చెందిన రాజేష్ సుమారు 40 ఏళ్ల క్రితం ఉద్యోగం కోసం విశాఖపట్నం వెళ్లి వ్యాపారంలో ఉన్నత స్థాయిలో సెటిల్ అయి, వ తమ అమ్మ పేరున 'పూసర్ల భాగ్యవతి' పేరున 'పిబిఎల్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ తో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు బూరె కొండయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పి.బి.ఎల్ చేసిన సేవల్లో క%శీ%దేపల్లి గ్రామంలో సుమారు మూడు లక్షల రూపాయలతో ఏడాది క్రితం లైబ్రరీని స్థాపించారన్నారు. ఇదే లైబ్రరీలో చదువుకున్న ఐదుగురు నిరుద్యోగులు పోలీస్ రిక్రూట్మెంట్ లో ఉద్యోగాలు పొందారని తెలియజేశారు. లక్ష్మీపురం గ్రామంలో సుమారు నాలుగు లక్షల రూపాయలతో నిరుద్యోగుల కోసం గ్రంథాలయమును ఏర్పాటు చేసారని తెలిపారు. ఇదే గ్రంథాలయంలో చదువుకున్న ఇద్దరు నిరుద్యోగులకు పోలీసు ఉద్యోగాలు పొందారని తెలిపారు. చోడవరం ప్రేమ సమాజానికి పిబిఎల్ రాజేష్ నాలుగు నెలల క్రితం ఏడు లక్షలు 50 వేల రూపాయలతో ఒక సోలార్ ప్యానల్ తో కూడిన పవర్ సప్లై ను ఇవ్వడం జరిగిందన్నారు. ఖండిపల్లి నుండి ఏ.పి.ఎస్.పి. సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన వారిలో సివిల్ కానిస్టేబుల్ గా చప్పగడ్డి చంద్రరావు, కడిమి జనార్ధన్ లు, ఏ.పి.ఎస్.పి కానిస్టేబుల్ గా చప్ప గడ్డి గణేష్, వేపాడ రాజుబాబు లున్నారు. లక్ష్మీపురం నుండి ఎంపికైన వారిలో పెద్దాడ రాము (సివిల్ కానిస్టేబుల్), ఇల్లపు నూకరాజు (వైజాగ్ రూరల్ సివిల్ కానిస్టేబుల్ ) గా ఎంపికయినారు. రెండు గ్రామాల నిరుద్యోగ యువకులు మరియు రెండు గ్రామాల సర్పంచ్ లు భవాని గణపతి, రాజ శేఖర్ కలసి గ్రామాలలో లైబ్రరీ స్థాపించి ఎందరో నిరుద్యోగ యువకులకు ఉపాధి చూపే విధంగా విదంగా సహకరిస్తున్న పి బి ఎల్ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదోని మున్సిపల్ హైస్కూల్లో నో అడ్మిషన్ బోర్డు

## విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆనందం

**కర్నూలు,ఆగస్ట్4(నీలగిరి వార్త ):**

కర్నూలు జిల్లా ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టిన విషయం తెలిసి చాలా ఆనందించానని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1,725 మంది విద్యార్థులున్న ఆ స్కూల్లో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికిపైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ సోషల్మీడియాలో పోస్టు పెట్టారు. నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్స్ అయిపోయాయని తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నా.. తమ పిల్లాడు ఒక్కడిని చేర్చుకోండి సార్ అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామంటు-న్న హెడ్మాస్టర్ ఫయాజుద్దీన్, టీ-చర్లు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి స్కూల్లో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ను తీర్చిదిద్దే రథసారథులు'అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

నీలగిరివార్త
సంపాదకీయం

# చట్టాలు కాలరాచి.. నీతివాక్యాలు మాట్లాడడమా ?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకులుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు.ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్ధంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలోఅసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకోవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిష్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు–న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడీ పెండింగ్లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్–తెలుగుదేశం –కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్ధతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్ధంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్ధంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.

# గిరిజన హక్కల కోసం పోరాడిననేత

## జార్ఖండం ఉద్యమంతో స్వరాష్ట్రం సాధించుకున్ననేత

## ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన గిరిజన నాయకుడు



రాంచి,ఆగస్ట్4(నీలగిరి వార్త):

శిబూ సోరెన్ ఆదివాసీ నాయకుడిగా, జార్ఖండ్ ముక్తి మోర్చా (ఓ౹౹) స్థాపకుడిగా చేసిన కృషి రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేశారు. రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది.శిబూ సోరెన్ 1944 జనవరి 11న జన్మించారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు– కోసం నడిపిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మూడుసార్లు జార్ఖండ్ ముఖ్యమంత్రిగా (2005లో 10 రోజులు, 2008–2009, 2009–2010) పనిచేశారు. ఆయన దుమ్కా లోక్సభ నియోజకవర్గం నుంచి ఏకంగా ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2004–2005, 2006లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు. జెఎంఎ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన శిబు సోరెన్ జనవరి 11, 1944లో జన్మించారు. నెమ్రా గ్రామంలో ఉమ్మడి బీహార్లో భాగమైన..ప్రస్తుతం జార్ఖండ్లో న్మించారు. ఆయన తండ్రి షోబరన్ సోరెన్. శిబు సోరెన్కు 15 ఏళ్ల వయసున్నప్పుడు వడ్డీవ్యాపారులు చేసిన దాడిలో తన తండ్రి షోబరన్ మృతి చెందాడు. ఈ ఘటన శిబు సోరెన్పై తీవ్ర ప్రభావం పడింది. హజారిబాగ్లోని గోలా హైస్కూల్లో శిబు సోరెన్ మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. రూపి సోరెన్ను జనవరి 1, 1962లో వివాహమాడారు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు దుర్గా సోరెన్ 2009లో మృతి చెందారు. కుమార్తె అంజని జెఎంఎం ఓడిశా యూనిట్కు నాయకత్వం వహిస్తుంది. ఆయన చిన్న కుమారుడు బసంత్ సోరెన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మరో కుమారుడు హేమంత్ సోరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. శిబు సోరెన్ మృతితో గిరిజనుల గొంతు వినిపించే జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఓ రాజకీయ శకం ముగిసింది. శిబు 'డిషోమ్ గురు' (దేశ నాయకుడు) గా విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. గిరిజనుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడిన నేతగా ఆయన గుర్తింపు పొందారు. అలాగే ప్రాంతీయ, జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించారు.1973లో ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎ కె రారు, బిహారీ మహతోలతో కలిసి శిబుసోరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా జెంఎంఎంను స్థాపించారు. ఆయన నాయకత్వంలో గిరిజన రాష్ట్రం జార్ఖండ్ కోసం జెఎంఎం పార్టీ ప్రధాన శక్తిగా ఎదిగింది. ప్రత్యేక రాష్ట్రం కోసం చోటానాగ్పూర్, సంతల్ పరగణ ప్రాంతాలలో ఈ పార్టీ బలమైన మద్దతును కూడగట్టుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి..వారి కలను సాకారం చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో దశాబ్దాల తరబడి సాగించిన ఆందోళనల తర్వాత నవంబర్ 15, 2000 సంవత్సరంలో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. శిబు రాజకీయ జీవితం 1980లోనే మొదలైంది. 1980లో ఏడవ లోక్సభ ఎన్నికల్లో దుమ్కా స్థానం నుంచి ఆయన పోటీ– చేసి గెలిచారు. ఈ స్థానం నుంచే ఆయన పలుమార్లు గెలిచారు. ఆయన 2020లో రాజ్యసభకు ఎంపీగా కూడా పనిచేశారు. అక్టోబర్ 2024లో గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు.శిబుసోరెన్ మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఎప్పుడూ పూర్తికాలం ఆ బాధ్యతల్లో లేరు. కేవలం కొన్నిరోజులు లేక..కొన్ని నెలలే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యల్లో ఉన్నారు. మార్చి 2–11 2005, ఆగస్టు 27 (2008) – జనవరి 12 (2009) వరకు, డిసెంబర్ 30 (2009) – మే 31 (2010) వరకు ఆయన సిఎంగా ఉన్నారు. యుపిఎ–1 హయాంలో 2004–2006 మధ్య మూడుసార్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖామంత్రిగా పనిచేశారు. ఆయన కేంద్ర మంత్రితవర్గంలో ఉన్న సమయంలో.. చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 1975 చిరుదిహ్ ఊచకోత కేసుకు సంబంధించి సోరెన్పై 2004లో అరెస్టు వారెంట్ జారీ చేయబడింది. దీంతో అతను కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్టు అయిన తర్వాత కొంతకాలం కస్టడీలో ఉన్నారు. ఆ తర్వాత బెయిల్ పొందిన తర్వాత తిగిరి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మార్చి 2008లో ఆయన ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యారు. 994లో తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝా కిడ్నాప్ మరియు హత్య కేసులో సోరెన్ నవంబర్ 2006లో దోషిగా నిర్ధారించబడ్డారు. 1993లో పి.వి నరసింహారావు ప్రభుత్వంపై జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా రాజకీయ పలుకుబడి కలిగిన ఝా నోరు మూయించేందుకు అతనిని శిబు సోరెన్ హత్య చేశారని సిబిఐ ఆరోపించింది. అయితే సోరెన్ ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఏప్రిల్ 2018లో సుప్రీంకోర్టు శిబుసోరెన్ను నిర్దోషిగా తేల్చింది.జూన్ 2007లో సోరెన్ను జైలుకు తీసుకెళుతున్నప్పుడు దేవఘర్ సమీపంలో ఆయన కాన్వాయ్పై పేలుడు పదార్థాలు విసిరి హత్యాయత్నం జరిగింది. అయితే ఈ దాడిలో ఆయన తప్పించు కున్నారు. ఆయన రాజకీయ జీవితంలో అస్థిరతలు ఉన్నప్పటకీ జార్ఖండ్లో ఆయన ప్రభావం చెక్కుచెదరకుండా ఉంది. ఆయన ఏప్రిల్ 2025వరకు 38 సంవత్సరాలు జెఎంఎం అధ్యక్షుడిగా నాయకత్వం వహించారు. ఆయన కుమారుడు హేమంత్సోరెన్ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఏప్రిల్లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. శిబుసోరెన్ దశాబ్దాల రాజకీయ జీవితం.. జార్ఖండ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలుపుతుంది. గిరిజనుల గుర్తింపు, గౌరవం, స్వయంపాలన కోసం చేసిన ఆయన పోరాటం.. ముందు తరాలకు శాశ్వత వారసత్వంగా నిలిచిపోతుంది.

# తిరుమల భద్రతకు టిటిడి పెద్దపీట

## ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా - భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్

తిరుమల,ఆగస్ట్4(నీలగిరి వార్త):

టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు– చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టె–క్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.



# బ్యారేజీల నిర్మాణంలో కెసిఆర్దే తుది నిర్ణయం

## కాళేశ్వరం నివేదకపై అధికారుల కమిటీ అధ్యయనం

హైదరాబాద్,ఆగస్ట్4(నీలగిరి వార్త):

కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ– నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించలేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు– ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలని ఈ మేరకు నివేదిక సారాంశాన్ని అధికారుల కమిటీ– వెల్లడించింది.

# ఈ హాస్టల్ లో మేముండలేం....

-పశువుల కంటే హీనంగా చూస్తున్నారు
-కూర అడిగితే గరిటతో కొడుతున్నారు...
-కిచిడీ తిని... 40 మంది విద్యార్థులకు అస్వస్థత
-హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాగమయి
-హస్పటల్ సందర్శించిన సబ్ కలెక్టర్
-వైద్యం అందించిన డాక్టర్ నవ్య కాంత్
-కారకులపై తీసుకోవాలి-ప్రజా సంఘాలు





కల్లూరు ఆగస్టు 4( నీలగిరి వార్త న్యూస్)

వారంతా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాల నుండి వచ్చిన పిల్లలు. కొందరికి తండ్రి లేరు. కొందరికి తల్లి లేరు.ఇంకొంత మందికి తల్లిదండ్రులు లేరు. మరి కొందరి ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఐ టి డి ఐ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుతున్న పిల్లలు. సోమవారం ఉదయం కిచిడీ తిని అస్వస్థకు గురయ్యారు నాసిరకమైన ఉడికి ఉడకని కిచిడీ తిని అస్వోస్త గుర్రై ఆసుపత్రి పాలైన సంఘటన కల్లూరులో చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే కల్లూరు మున్సిపాలిటీ పరిధి గిరిజన సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయ్యి 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్పందించిన హాస్టల్ సిబ్బంది ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అందుబాటులో ఉన్న డాక్టర్ నవ్య కాంత్ సిబ్బందితో కలిసి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాప్రాయం నుండి కాపాడారు. సోమ వారం ఉదయం కిచిడి తిన్న విద్యా ర్థులు అందరూ కడుపునొప్పి, వాంతులు కాగా విద్యార్థులు అస్వస్థతకు అవ్వడంతో గురయ్యారు. విషయం తెలుసుకున్న ఏ ఎం సి చైర్మన్ హాస్పిటల్ కి చేసుకుని విద్యార్థుల పరిస్థితి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు తెలపగా స్పందించిన ఎమ్మెల్యే హుటా హుటిన కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ కి చేరుకుని చికిత్స పొందుతున్న విద్యా ర్థులను చూసి చలించి ఆమె వైద్యం చేశారు. స్వతహాగా డాక్టర్ అయిన ఎమ్మెల్యే విద్యార్థులకు వైద్యం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం హాస్టల్ సందర్శించి జరిగిన సంఘటనపై హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలకైతే ఇలాంటి భోజనం పెడతారా, అంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నాణ్యమైన ఆహారాన్ని అందిం చాలనే లక్ష్యంతో మెనూ రేట్లు కూడా పెంచితే ,నిర్లక్ష్యంగా వ్యవహరించి నాసి రకమైన ఆహారం అందిస్తారా అని హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ హాస్పిటల్లో వైద్యం పొందు తున్న విద్యార్థులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ నవ్య కాంత్ కి సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి విషయం తెలిసిన వెంటనే హాస్పటల్ కు చేరుకుని, దగ్గరుండి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ హాస్టల్లో మేము ఉండలేమని ,పశువుల కంటే హీనంగా చూస్తున్నారని ,తమ ఆవేదన వ్యక్తం చేశారు. పురుగులు అన్నం పెడుతున్నారని ,ప్రశ్నిస్తే కొడుతున్నారని, కూర అడిగితే వంట మనిషి గరిటతో కొడుతుందని ,మీ ఇండ్లలో ఇంతకంటే నాణ్యమైన అన్నం తింటున్నారా అంటూ, మారు అన్నం అడిగిన తిడుతున్నారని విద్యా ర్థులు వాపోయారు. ఏది ఏమైనా విద్యా ర్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వార్డెన్, వంట మనిషిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం, సిపిఐ, ఎస్ఎఫ్ఐ, విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అనేక సమస్యలతో ఉన్న హాస్టల్లో పరిస్థితిని విద్యార్థుల తల్లి దండ్రులు, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్లగా అధికారులతో మాట్లాడి పూర్తి రక్షణ కల్పించే విధంగా, నాణ్యమైన ఫుడ్ అందించే విధంగా చర్యలు తీసు కుంటా మని అన్నారు. ఉడికకీ ఉడకని కిచిడీ తిన్న విద్యార్థులు మాత్రమే అస్వస్థతకు గుర్రై ఇబ్బంది పడ్డారని అధికారులు తెలిపారు. విద్యార్థులు తిన్న కిచిడిని ఎమ్మెల్యే రాగ మయి, డాక్టర్ నవ్య కాంత్, తహశీల్దార్, ఎంపీడీవో పరిశీలించారు. ఆ స్వస్థతకు గురైన విద్యార్థులను ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు తమ వాహనాల్లో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటు కున్నారు. ఏది ఏమైనా విద్యార్థుల జీవి తాలతో చెలగాటం ఆడుతున్న అధి కారులపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## విద్యార్థుల కు నాణ్యమైన విద్యా బోధన అందించాలని అధికారులకు ఆదేశించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారము వికారాబాద్ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ,మరియు మోమిన్ పెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల లో విద్యార్థులు ఉండే తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు బోధనా విధానం పై పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఏ ఏ సబ్జెక్టు జరిగాయి , పోర్షన్ ఎంతవరకు పూర్తి అయినదని విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. లెక్చరర్స్ కు సంబంధించిన హాజరు రిజిస్టర్ ని పరి శీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిమౌళిక వసతులతో పాటు విద్యా బోధనా ఉండాలన్నారు. కళాశాల లలో పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరము మోమిన్పేట్ పశువైద్య శాలను తనిఖి చేసారు. పశువైద్య సిబంది ఒక్కరే ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్. కార్యాలయములో బయోమెట్రిక్ ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ నాయక్, వికారాబాద్ ఎం పి డి ఓ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు,మోమిన్ పేట్ ఎంపీడీఓ విజయలక్ష్మి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.





## జి కొత్తపల్లి పంచాయతీలో గ్రీవెన్స్ డే

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

డిపిఓ ఆదేశాల మేరకు సోమవారం జి కొత్తపల్లి గ్రామపంచాయతీలోగ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందించిన దరఖాస్తులను అనంతరం సంపద తయారీ కేంద్రం లో తయారైన వర్మి కంపోస్ట్ 180 కేజీలను కేజీ ?10 చొప్పున విక్రయించారు. సేంద్రీయ ఎరువులతో సాగు చేసిన కూరగాయల విక్రయ కేంద్రమేర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలోని డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర రావు,పంచాయితి కార్యదర్శి గోపి, సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.



## నవోదయ విద్యాలయ ప్రవేశ ఫలితాలు లో అక్షర శ్రీ విద్యానికేతన్ విద్యార్థి ప్రతిభ

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి



చీడికాడ గ్రామం చీడికాడ మండలం లో గల అక్షర శ్రీ విద్యానికేతన్ విద్యార్థి మతల భార్గవ్ (జైతవరం) నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి నవోదయ పాఠశాల లో 6 వ తరగతిలో చేరుటకు అర్హత సాధించినట్లు గా పాఠశాల కరెస్పాండెంట్ బొబ్బిలి మధు తెలియజేశారు. ఈ సంవత్సరం నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించి విశాఖ పట్నం కొమ్మాది లో గల నవోదయ పాఠశాల లో ప్రవేశం పొందినందుకు గర్విస్తున్నామన్నారు. ఈ పాఠశాల లో విద్యార్థి 6 వ తరగతి నుండి ఇంటర్ వరకు సీబీఎస్ఈ సిలబస్ లో ఉచితంగా చదువుకోవచ్చని కరెస్పాండెంట్ తెలియజేశారు. ఈ విజయానికి విద్యార్థి కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత ప్రధాన కారణమని తెలిపారు. పాఠశాల తరఫున విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తు విద్యాభ్యాసంలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## లక్కవరం విద్యార్థులు కు ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ

### అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో మెటీరియల్ వితరణ

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లక్కవరం గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న విధ్యార్థినీ, విద్యార్థులు కు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ ఎం ఎస్ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పద్మజ అధ్యక్షత వహించారు. ట్రస్ట్ సభ్యులు జూరెడ్డి దివాకర్, ఇంఛార్జి హెచ్ఎం పద్మజ, ఉపాధ్యాయులు చేతులు మీదుగా విద్యార్థినీ విద్యార్థులు కు ఈ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి హెచ్ఎం ఉపాధ్యాయ సిబ్బందిఅమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఈర్లి రవి కుమార్, టి. సాయి హేమంత్, ఎం వి స్వామి మాస్టార్ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం

-ఘనంగా దేవులపల్లి ధార్మిక జన్మదినం -ఆస్పత్రి వద్ద 200 మందికి అల్పాహారం పంపిణీ

-చిరంజీవి ధార్మికకు శుభాకాంక్షలు తెలియజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలను కొనసాగింప చేయడమే లయన్స్ క్లబ్బుల ముఖ్య ఉద్దేశమని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ ఇడం రాములు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. విడం రాములు కుమార్తె అల్లుడు దేవులపల్లి చంద్రజ్యోతి రామకృష్ణ ల కుమార్తె దేవులపల్లి ధార్మిక జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్లకు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలను ఆసుపత్రికి వచ్చే వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లయన్స్ క్లబ్ పేదలకు సేవలు అందించడం కోసం ముందు వరుసలో ఉంటుందని ఇటీవల జన్మదిన లయన్స్ క్లబ్ ద్వారా జరిపి ఎంతో ఆనందాన్ని పొందామని చిన్నతనం నుండి సేవను చిన్నారులకు నేర్పించాలని అప్పుడే మనిషిలో ఉన్న గుణ దానగుణం బయటికి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇడం రాములు యాదమ్మ, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, నీల బుచ్చయ్య, నల్లగాసు సత్యనారాయణ, చిలుకూరి కాశీనాథ్ ఆస్పత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో బోనాల పండుగను జరుపుకోవాలి

ఆగష్టు10న బోనాల పండుగకు ఏర్పాట్లు పూర్తి

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఆగష్టు నెల 10న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్రిష్ణా టాకీస్ఆ సమీపంలోని శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పట్టణ సీఐ వెంకటయ్య , మున్సిపల్ కమీషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో ఈ నెల 10న బోనాల పండుగ జరగనున్న ఊర ముత్యాలమ్మ ఆలయంను కొప్పుల వేణారెడ్డి సందర్శించి మున్సిపల్, పోలీసు అధికారులతో కలసి ఏర్పాట్లను పర్యవేక్షించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని నలుమూలల నుంచి 10 వేల మంది వరకు భక్తులు బోనాలు సమర్పించేందుకు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని నివారించేందుకు ఆలయం వెలుపల, బయట బారీ కేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేందుకు ఆలయ కమిటీలు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచనలు చేశారు.





# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి కాన్పుల వార్డులో సోమవారం పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర సెక్రటరీ మాకం చంద్రమౌళి లక్ష్మి ల ఏకైక కుమారుడు మాకం సాయి భాగ్యశ్రీ ల కుమారుడు(మాకం చంద్రమౌళి లక్ష్మీల) మనవడు వేదాంష్ ముందస్తు జన్మదిన పురస్కరించుకొని కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ మిత్ర సభ్యుల కుటుంబ సభ్యుల వివాహ వార్షికోత్సవాలు జన్మదినాలను పేదలు అనాధలు వృద్ధులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. చిరంజీవిని ఆశీర్వదించడం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర అధ్యక్షులు ఇడం రాములు, కోశాధికారి చిలుకూరి వెంకటేశ్వర్లు, జెడ్ సి వనం శ్రీనివాసులు, ఎం జె ఎఫ్ డాక్టర్ పి జె సామ్సన్, ఫాస్ట్ ప్రెసిడెంట్ అంకం చంద్రమౌళి, చేపూరి భీష్మాచారి వనం చంద్రశేఖర్ శ్రీరామోజు శ్రీనివాసచారి, మాకం సాయి భాగ్యశ్రీ, లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్: మాజీ ఎమ్మెల్యే యం. భూపాల్ రెడ్డి.

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 4:**

అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని మాజీ ఎమ్మెల్యే యం. భూపాల్ రెడ్డి అన్నారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం %ణ.ూా.ా% కు వినతి పత్రం అంధ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం. భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తను ఎమ్మెల్యే గా ఉన్నపుడు లాటరీ సిస్టమ్ ద్వారా లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంపిక చేయడం జరిగింది అన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం పేదలను గుర్తించి ఇండ్లను కేటాయించ%శీ% అన్నారు.అర్హులైన నీరు పేదలకు వెంటనే ఇండ్లను పంపిణీ చేయాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం ఎల్లపుడు ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి పరమేశ్వర్ ,పట్టణ అధ్యక్షుడు నాగేష్,పరశురామ్,రవీందర్ నాయక్,నజీబ్,లబ్ధిదారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై సీఎం చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

జర్నలిస్టులపై సీఎం వ్యాఖ్యలు సరైనవి కావు!

సీఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జర్నలిస్టుల క్షమాపణ చెప్పాలి!

ప్రజా సంఘాల జేఏసీ జిల్లా ఛైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్!

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జర్నలిస్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా ఛైర్మన్ మాదాసి సురేష్ అన్నారు.సోమవారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల మద్దతుతోనే గద్దెనెక్కిన సీఎం అక్షరం ముక్క రానోడు జర్నలిస్టుగా చాలామంది అవుతున్నాడని కించపరచడం సరైనది కాదని వెంటనే ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధమైన సీఎం పదవిలో ఉండి పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా మాట్లాడడం గర్హనీయమని పేర్కొన్నారు. సీఎం వెంటనే జర్నలిస్టులకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు మోరే ఐలయ్య తదితరులు పాల్గోన్నారు.



# ఘనంగా జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

మన్సూరాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఎల్బీనగర్, సెంట్రల్ బ్యాంక్ కాలనీ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఆయన చేత కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా భీమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా పిల్లల కోసం సతీష్ గ రవి లు బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేసి 41 యూనిట్స్ బ్లడ్ సేకరించారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులులివిజయ భాస్కర్ రెడ్డిలి స్పందన పాలాది పాపయ్య గారి పరమేశ్వర్ ఉచిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు బోజన్నాన్ని ఏర్పాటు చేశారు.మన్సూరాబాద్ బిఆర్ ఎస్ వి అధ్యక్షుడు సాయి గౌడ్ , మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 319 విద్యార్థులకు టై మరియు బెల్టులు పంపిణీ చేశారు. డివిజన్ బిఆర్ ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీ లిపాతూరి త్రిలోక్ గౌడ్ లు , లిఅమ్మ చేయూత ఫౌండేషన్ లో ఉంటున్న వికలాంగులకు భోజనం మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.సతీష్ లిదుర్గా రావు లు కలిసి జిహెచ్ ఎంసి పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, సీనియర్ నాయకులు రుద్ర యాదగిరి, నర్రి వెంకన్న, అనిల్ కుమార్, చంద్రా రెడ్డి, కోదండ సురేష్, నరసింహ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, నాగార్జున మరియ నియోజకవర్గ పరిధి సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, డివిజన్ ప్రజలు, మిత్రులు, అభిమానులు, యువత, శ్రేయోభిలాషులు, భారీ ఎత్తున తరలివచ్చి రఘువీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి సొంతకల నెరవేరుతుంది

కొమ్మల,విశ్వనాధపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారం గీసుగోండ మండలం కొమ్మల విశ్వనాధపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల తీరును అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా అన్ని విధాలుగా అధికారులు సహకరించాలన్నారు.ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అత్యధిక ధరలకు ఇసుక సరఫరా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు.ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.



# డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ సమక్షంలో 'కొండబాల' కాంగ్రెస్ లోకి చేరిక

-మాజీ ఏఎంసీ చైర్మన్ తో పాటు వందలాది మంది చేరిక

**ఖమ్మం నీలగిరి వార్త జిల్లా బ్యూరో:**

మధిర మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, కొండబాల కోటేశ్వరరావు, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడితో పాటు పలు గ్రామాలకు చెందిన వందలాది మంది సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్లో డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బోనకల్ మండలంలోని పలు గ్రామాల నుంచి 25 వాహనాల ద్వారా హైదరాబాద్ కు వెళ్లారు. బీఆర్ఎస్ నుంచే అత్యదికంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల వారితో కొండబాలకు మంచి పరిచయాలు ఉన్నాయి. వివాద రహితుడిగా ఆయనకు మంచి పేరుంది . కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా నియోజకవర్గంలో ముమ్మందు గ్రామాల నుంచి చేరికలు ఉంటాయన్న చర్చ జరుగుతుంది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాలను సాదిస్తుందన్న దీమా పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికే వేలాది కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్న డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి విజన్కు ఆకర్షితులై అందరూ కాంగ్రెస్ బాట పడుతున్నారు.





# ఏక్ మామిడి గ్రామంలో సారీ ఫంక్షన్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కు పరమేష్

గ్రామంలోని మొగుల్జాల కృష్ణ కూతురి శారీ ఫంక్షన్ లో పాల్గొన్న పార్టీ నాయకులు యువకులు ఒక శుభకార్యంలో తన కార్యకర్తలతో మిత్రులతో కలిసి శారి ఫంక్షన్ లో పాల్గొని ఆశీర్వదించడం జరిగిందని పేర్కొన్నారు అదేవిధంగా సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు బట్ట ఈశ్వర్ రాహుల్ నరేష్ నర్సింలు ప్రేమ్ కుమార్ నర్సింలు అశోక్ గురించి కమల్ తదితరులు పాల్గొన్నారు



# మంత్రి పర్యటనలో జి సి సి చైర్మన్' గైర్హాజరు

## అందుకేమో ఆ డైరెక్టర్లను దూరం పెట్టిన మంత్రి

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి జిల్లా పాడేరు పర్యటనలో బాగంగా సోమవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముందుగా విశాఖ పట్నం నుంచి బయలుదేరి రోడ్ల మార్గాన మోదకొండమ్మ ఘాట్ రోడ్డు గుండా పాడేరు చేరుకోనుండగా ముందుగా అమ్మ వారి పాదాలులో దర్శించుకొన్నాకా మినుములూరు డి ఆర్ డిపో ను సందర్శించాల్సి ఉండగా వాస్తవానికి ఈ కార్యక్రమానికి కర్త కర్మ క్రియ ప్రోటోకాల్ దగ్గ రుండి గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ చూసుకోవాల్సి ఉన్నపటికీ ఒక రాష్ట్ర మంత్రి అందులో పౌర సరఫరా శాఖ మంత్రి పర్యటనకు వస్తున్నారని తెలిసే గైర్హాజరు అయ్యారా...? లేక కావాలని మరో చోట వెళ్ళరా అని అందరూ ప్రశ్నించుకొన్న సందర్భం ఎక్కువగా అక్కడ కనిపించిన పరిస్థితి నెలకొంది. దానికి తోడు గిరిజన సహకార సంస్థ కు చెందిన డైరెక్టర్ లను పౌర సరఫరా శాఖ మంత్రి కనీసం దగ్గరకు కూడా రానివ్వక పోవడం చర్చంసనీయం అయింది. ఒకింత బిజెపి పెద్దలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారనడంలో సందేహమే లేదని చెప్పకతప్పదు.జి సి సి చైర్మన్ కనిపించకపోవడం కాదుగాని పెద్ద చర్చ కు దారి తీసి హాట్ టాపిక్ గా మారింది. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వ కార్యక్రమాలన్నీ కలిసికట్టుగా చేస్తున్నప్పటికీ అరకు పాడేరు నియోజకవర్గాలకి వచ్చేసరికి అధికార మంత్రులు పర్యటనకు వస్తే మాత్రం కేవలం ఆ పార్టీకి చెందిన వారు మాత్రమే పాల్గొని కార్యక్రమాలు చేయడం కొసమెరుపుగా ఉండడం విశేషంగా భావించవచ్చు. మొన్నటికి మొన్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, గిరిజన ప్రాంతంలో పర్యటనకు వచ్చినప్పుడు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మాత్రమే అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అంటి అంటనట్లుగా వ్యవహరించారు. అదే మాదిరిగా సోమవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీకి చెందిన వారు కావడంతో అధిక సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు అధి సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ముందుండి నడిపించడం జరిగింది. ఇదే ఆచార్యానికి గురి చేస్తుందంటే గిరిజన ప్రాంతంలో కూటమి నాయకులకు సౌఖ్యత లేదని భావించ వచ్చా..?.




# మంత్రి నాదేండ్ల మనోహర్ ను కలిసి న సర్పంచ్ పాడురంగ స్వామి

## గిరిజన ప్రాంతంలో డి ఆర్ డిపోల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి సీబీఐ వినతి

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరా మంత్రి నాదెండ్ల మనోహర్ ను టీడీపీ డివిజన్ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి దుస్సలువ కప్పి పుష్పగుచ్చం అందించి డిఆర్ డిపోలకు సంబంధించిన వివిధ సమస్యలపై వినతి పత్రం అందించారు. అనంతరం మీడియాతో పాండురంగ స్వామి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో డి ఆర్ డిపోల సమస్యలను పరిష్కరించాలని గిరిజన ప్రాంతంలో అనేక చోట్ల డి ఆర్ డిపోలు శీదిలా వ్యవస్థకు చేరుకున్నాయని కొన్ని చోట్లా డి ఆర్ డిపోలు లేక అద్దె భవనాలలో నడుతుపుతున్నారని మంత్రి ని వివరించడం జరిగిందన్నారు.శిదిలా వ్యవస్థకు చేరుకున్న డి ఆర్ డిపోల భవనాలను తక్షణమే మరమ్మతు చేయాలని, డి ఆర్ డిపోలు లేని చోట్లా కొత్త డి ఆర్ డిపోలను మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి గడుతుల మురళి, గోమాంగి పంచాయతీ అధ్యక్షులు జంపారంగి ధనుంజయ, టీడీపీ నాయకుడు జంపారంగి తిరుపతిరావు పాల్గొన్నారు.



# నూతన కె.ఆర్ కన్వెన్షన్ రెసిడెన్సీని ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మెయిన్ రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో నూతనం గా నిర్మించిన కె.ఆర్ కాన్వెంక్షన్ రెసిడెన్సీని హాల్ ను ప్రారంభించిన కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని సోమవారం ప్రారంభించారు. శాసనసభ్యులు మాట్లా డుతూ కె.ఆర్ కన్వెన్షన్ రెసిడెన్సీని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఈ కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటు ధరల్లో ఇవ్వాలని యాజమాన్యం ప్రభుత్వానికి ప్రజా సేవకు సహకరించాలని. ఆయన అన్నారు.ఈ కల్యాణ మండపం వ్యవస్థాపకులు దొమ్మేరు గ్రామానికి చెందిన కి. రఘుబాబు మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం ప్రజలకు శుభ కార్యాలయాలకు, సమావేశాలకు అతి తక్కువ ధరలో అందిస్తున్నామని రూమ్ సదుపాయాలు కూడా కలవని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకవల్లి సత్తిబాబు జనసేన నాయకులు గంగుమల్లి స్వామి కొప్పాకు విజయకుమార్ పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రెండ్షిప్ దినోత్సవ వేడుకలు

**మాడుగుల నీలగిరి వార్త ప్రతినిధి**

అంతర్జాతీయ వాసవి క్లబ్ బడ్జెట్లో ఇరుకుల రామకృష్ణారావు పిలుపుమేరకు ఆదివారం సాయంత్రం మాడుగులలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ఒకరినొకరు రక్షలు కట్టుకుంటూ మీరు మాకొచ్చా మేము మీకు రక్ష మనమంతా ఈ సంఘానికి రక్షణ అంటూ చెప్పుకున్నారు. సందర్భంగా స్నేహితుల దినోత్సవ ప్రాముఖ్యతను ముఖ్య అతిథిగా వచ్చిన వాసవి జిల్లా అధికారి వై పరమేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ పుట్ట మాధవి, రీజనల్ చైర్ పర్సన్ పి నానాజీ, మాడుగుల ఎంకోడూరు చింతలి గాదిరాయి క్లబ్ అధ్యక్షులు కే రమేష్, ఎం రమణబాబు, కే గున్నయ్య శెట్టి, జంపిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ మేడిశెట్టి అర్జునరావు, జూన్ 1 చైర్పర్సన్ ఎస్ అప్పారావు, పాడేరు వనిత మోదమా%శీ%బ హిల్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎస్ మనీ, మాడుగుల వనిత క్లబ్బు అధ్యక్షురాలు పి రాధిక తోపాటు వివిధ క్లబ్బుల సభ్యులు పాల్గొన్నారు.



# కమెండో జిపుల్లో 5వ తేదీలోగా ఇంటివద్దకే డెలివరీ

## -69 సబ్ డిపోలు ఏర్పాటు-పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్





**పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి**

ఒకటి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న లబ్దిదారులకు కమెండో జిపుల్లో 5వ తేదీలోగా ఇంటివద్దకే నిత్యావసర సరుకులు అందజేయడం జరుగుతుందని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) పర్యటనలో పాడేరు మండలం మినుములూరు,సుంద్రుపుట్టు డిఆర్ డిపోలు, మండల స్థాయి గోదాములు (ఎంఎల్ఎస్ పాయింట్స్ ) పరిశీలించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో పౌరసరపరాల శాఖ, గిరిజన కార్పోరేటివ్ వ్యవస్థ నుంచి ప్రతి గ్రామంలో రేషన్ అందుతుంది అనే అంశంపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయడం కోసం ఈ పర్యటన అన్నారు.రాబోయే రోజుల్లో ఈ వ్యవస్థను ఇంకొంచెం ప్రక్షాళన చేసి ఆధునీకీకరణ ఆలోచనతోటి తప్పకుండా వీళ్ళందరూ కోరినట్టు వాళ్ళకు కావలసిన నిత్యావసర సరుకులు ఇక్కడే తక్కువ ధరకు అందించడానికి కావలసిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఒకటి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న లబ్దిదారులకు కమెండో జిపుల్లో పద్ధతి ప్రకారం అందజేయుటకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎండిఓ వాహనాల ద్వారా పూర్తి స్థాయిలో పంపిణి సక్రమంగా జరగలేదని, ఎక్కడో ఒక్క చోట కొంత సమయం అందుబాటులో ఉంచేవారని ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అయ్యారన్నారు. షాప్ ల ద్వారా పంపిణి చేయడం వలన 1వ తేదీ నుండి 15వ తేదీలోగా వెళ్లి తెచ్చుకోవచ్చని, ఈ అవకాశాన్ని అందరికి సంతృప్తికరంగా మార్పును హర్షిస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం ఉన్నా వాటిని పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అదే విధముగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మన రాష్ట్రము మరింత గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అహర్నిశలూ అందరం కృషి చేస్తున్నామన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డా. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా పౌర సరఫరాల అధికారి బి మోహన్ బాబు, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, సిఎస్డిటి ప్రశాంత్, పౌర సరఫరాల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి

## -25 నుండి కొత్త రేషన్ కార్డులు-ఈకెవైసి ప్రక్రియ వేగవంతం చేయాలి

## -పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని,ఆగష్టు 25వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయని పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు.సోమవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాల శాఖామాత్యులు మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో వాస్తావ పరిస్థితులు పరిసిలించడానికి, రేషన్ సరఫరా జరుతున్న పనితీరు పరిసిలించడానికి ఈ రోజు అధికారులు , ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు. వయో వృద్దులకు ఇంటికే నిత్యావసర సరుకులు అందిసచడం జరుగుతుందన్నారు. ఎఫ్ పి షాప్ ల ద్వారా పంపిణి చేయడం వలన 1వ తేదీ నుండి 15వ తేదీలోగా వెళ్లి తెచ్చుకోవచ్చని, ఈ అవకాశాన్ని అందరికి సంతృప్తికరంగా మార్పును హర్షిస్తున్నారన్నారు. ఆగష్టు 25వ తేదీ నుండి (స్మార్ట్) కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా 1,46,00000 అందజేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పౌరసరఫరాల శాఖ నుంచి అనేక సంస్కరణలు, కొత్త విధానం ప్రజలకు మరింత మేలైన సేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నమన్నారు. భారతదేశం లోనే 96.4 శాతం ఈకెవైసి పూర్తి చేస్కని ఆంధ్రప్రదేశ్ అగ్ర స్థానంలో నిలిచిందన్నారు. 1400 టవర్స్ నిర్మాణం అందుబాటులో ఉన్నాయని, ఇంకా కొన్ని టవర్స్ త్వరలోనే రానున్నాయని అన్నారు. దీపం పథకం గ్యాస్ డెలివరీ విషయం లో ఎటువంటి అవకతవకలు జరగకూడదన్నారు. ప్రతి లబ్ధిదారుణి కి రూ. 851 లకు మూడు సైలింద్రేస్ డెలివరీ జరగాల్సిందే అన్నారు. గిరిజనాలు కస్టపడి సృష్టిస్తున్న గిరిజన సంపదను 29 వేల ఎఫ్ పి షాపుల్లో అందుబాటులోకి తేవడం జరుగుతుంది అన్నారు. రాబోయే రోజులలలో మరింత మెరుగైన సేవలు నాణ్యమైన సరుకులు ఇవ్వడానికి చెర్యలు చేపడతామన్నారు. మంచి సంస్కహరణలు తీసుకురావడం జరిగిందని, మేలురకమైన బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. సంతల వద్దకు వెళ్లి అక్కడ దీపం పథకం, నిత్యావసర సరుకులు ఎలా అందుతున్నాయి అన్న అంశాలపై ఆరాతియాలన్నారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వం




వచ్చిన తరువాత చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ జిల్లాలో మండలాల వారీగా చౌక ధర దుకాణాలు, ఆన్లైన్, డోర్ టు డోర్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణి వివరాలు వివరించారు. అలాగే ఈకెవైసి స్టేటస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పౌరసర్ఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్ పలు సూచనలు అందజేశారు. పౌర సర్ఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ ఎల్ పిజికి కూడా ఈకెవైసి తప్పక చేయించాలని, ఈకెవైసి చేస్తేనే లబ్దిదారులు పెరుగుతారన్నారు. జిల్లాలో నేటికీ 25 శాతం మాత్రమే ఈకెవైసి జరిగిందని ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జి.సి.సి మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారీ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, సహాయ కలెక్టర్ సాహిత్, వర్చ్యువల్ ద్వారా రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కట్టా సింహాచలం, అపూర్వ భారత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఝాన్సీ రామ్, జిల్లా విద్య శాఖాధికారి పి. బ్రహ్మాజీ సంబంధిత శాఖాధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, సిఎస్డిటి లు పౌరసర్ఫరాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యాప్స్ ల భారం తగ్గించండి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



సెల్ ఫోన్లు అప్పగించి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసిన అంగన్వాడి వర్కర్స్ కొవ్వూరు డివిజన్ ప్రాజెక్ట్ అంగన్వాడి కార్యకర్తలు అందరూ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిహె మాణిక్యంబ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సరిగా సపోర్ట్ చేయక పనిచేయకపోవడం 5జి సదుపాయం లేకపోవడం కారణంగా లబ్ధిదారులు సెంటర్ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోని కారణంగా సోమవారం రాష్ట్ర సంఘం పిలుపుమేరకు కొవ్వూరు ఐసిడిఎస్ పరిధిలోని చాగల్లు, తాళ్లపూడి,కొవ్వూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లను కొవ్వూరులో గల డివిజన్ కార్యాలయంలోఅధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ మాణిక్యంబ మాట్లాడుతూ ఒకే పనిని వేర్వేరు యాప్స్ లో పని చేయాల్సి వస్తుందని టెక్నాలజీ మారుతున్నప్పటికీ ప్రభుత్వం సరైన స్మార్ట్ ఫోన్లు సరైన నెట్వర్క్ అందుబాటులోనికి ఇవ్వలేదని ప్రభుత్వం ఇచ్చిన యాప్స్ నిర్వహణకు సాఫ్ట్వేర్ కూడా అప్డేట్ గా లేకపోవడం వలన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్ని యాప్స్ కలిపి ఒకే యాప్ గా తీసుకు వస్తాను అన్న హామీని అమలు చేస్తే లబ్ధిదారులకు కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రభుత్వం సరైన ఫోన్, నెట్వర్క్ సదుపాయం కల్పించి ఒకే యాప్ గా మార్పు చేసే వరకు ఆఫ్ లైన్ రికార్డ్స్ నిర్వహణ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి,సి. హెచ్.మాణిక్యాంబ ఎన్. వసంత కుమారి బి.శ్రీదేవి పి.గౌతమి ఎ.అమరావతి కె.సుజాత టి.విజయ కుమారికె. లక్ష్మీ సి.హెచ్.బ్రహ్మ ఎన్.సీతారత్నంపి. చైతన్య కే.సి. లక్ష్మీఆర్. రమాదేవి తదితరులు నాయకత్వం వహించారు వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# గట్టు మహేష్ అసత్య ఆరోపణలు మానుకో

## -నీ అవినీతి బాగోతం తెలియనిది ఎవరికి-ఆర్యవైశ్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ పేరు మీద లక్షలలో దండుకున్నావు

## -మాజీ మేయర్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు గుండ ప్రకాష్ ప్రత్యరోపణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారం వరంగల్ నగర మాజీ మేయర్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు గుండా ప్రకాష్ రావు వరంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనని కొందరు పనిగట్టుకుని నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించది లేదని గట్టు మహేష్ ను ఉద్దేశిస్తూ వరంగల్ పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు గుండ ప్రకాష్ హెచ్చరించారు. నాలుగు దశాబ్దాల పైగా ప్రజా క్షేత్రంలో వివిధ విభాగాల్లో వివిధ పదవుల్లో ప్రజలతో ఎన్నుకోబడిన నన్న నువ్వు విమర్శించే హక్కు నీకు లేదని మాజీ మేయర్ గుండ ప్రకాష్ అన్నారు. ఆర్యవైశ్య సమాజానికి ఎవరు ఏం చేసింది బహిరంగ చర్చకు సిద్ధమా అని తెలిపారు. ఆర్యవైశ్య సమాజానికి రాజకీయ రంగు పులిమి అపరాధిష్ట పాలు చేస్తే ఊరుకునేది లేదు అని అన్నారు. నా ఆరోగ్యం సహకరించక దూరం ఉన్నానే కానీ ముఖం చాటేసి కాదు అని. అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరమైన న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు అని గట్టు మహేష్ పై గుండ ప్రకాష్ మండిపడ్డారు తదుపరి పత్రికా సమావేశంలో ఆర్యవైశ్య సమాజాన్ని అడ్డం పెట్టుకొని గట్టు మహేష్ చేసిన అవినీతి అక్రమాల భాగోతం ఆధారుల తోటి బయటపెడతానని మాజీ మేయర్ గుండా ప్రకాష్ అన్నారు. తాను కాలేజీ స్థాయి నుంచి ప్రజాసేవ సామాజిక సేవ పట్ల నిబద్ధతతో ఉండి కాలేజీ స్థాయిలో విద్యార్థుల విద్యార్థి నాయకుడిగా రెండుసార్లు కౌన్సిలర్ గా రెండు మార్లు కార్పొరేటర్ గా చాంబర్ ఆఫ్ కామర్స్ లో కార్యదర్శిగా నగర మేయర్ గా గ్రేట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికై పదవులను నిర్వహించానని ఆర్యవైశ్య సంఘ బాధ్యతలు చేపట్టి సంఘాన్ని 10 పరపతి సంఘాలను ఏర్పాటు చేసి వైశ్యులకు వడ్డీ లేని రుణాలను పరిపాలి సంఘాల ద్వారా సహకారాన్ని అందిస్తూ ఆర్యవైశ కుటుంబాలకు చెందిన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యా సహకారం అందిస్తూ ఆర్యవైశ్య ఆడపిల్ల కు కళ్యాణానికి 1.5 గ్రాముల పుస్తెలతాడు 100 గ్రాముల వెండి 2500 నగదు అందజేస్తున్నామని, చనిపోయిన కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం పెన్షన్ రూపంగా దాదాపు 200 మంది వైశ్యులకు ?250 చొప్పున పెన్షన్ అందజేస్తున్నామని ఆర్యవైశ్య సత్రం అభివృద్ధికి సహకారాన్ని అందిస్తూ ములుగు రోడ్డు లోని వాసవి మాత దేవాలయానికి అభివృద్ధికి సహకారాన్ని అందించానని అలాంటి నాపై కొందరు కావాలని కక్షగట్టి బురద చల్లడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. అనారోగ్య రీత్యా వైద్యం కోసం కొన్ని రోజుల నుండి నగరానికి దూరంగా ఉండి వైద్యం చేయించుకుంటాను అని గుండ ప్రకాష్ తెలిపారు. కొందరు కావాలని నేను ఏదో తప్పు చేస్తున్నట్లు అందుకే కనబడటం లేదని ప్రచారం చేస్తున్నారు. తాను ఎక్కడికి వెళ్లలేదని ఆరోగ్యం నిలకడగా ఉందని అన్నారు. ఆర్యవైశ్య సంఘం పేరిట



ఎవరెవరు ఏ అక్రమాలు చేశారో నా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని త్వరలో అవి బయటపెట్టి వాళ్ళ అసత్య ఆరోపణలకు పులిస్టాప్ పాడుతానని గుండ ప్రకాష్ అన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఏర్పాటుపై లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఏర్పాటుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. దేశంలో లేకపోయిన ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని ఎంపీ గుర్తు చేశారు. లోక్‌సభ వర్షా కాల సమావేశాల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటికే తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం కు అవసరమైన భూమి, మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. "హైదరాబాద్ లో ఇప్పటికే వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని ఎంపీ పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ స్పందిస్తూ ప్రస్తుతం హైదరాబాదు లో స్థాపనకు ఎటువంటి ప్రతిపాదన కేంద్రం వద్ద పరిశీలనలో లేదని చెప్పారు. దేశంలో ఇప్పటికే 21 ఉన్నా యని వివరించారు.కేంద్రం స్పందనపై వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం లోని యువతకు మంచి మేనేజ్ మెంట్ విద్య అవసరంఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం శక్తివంతమైన వృద్ధిని కొనసాగించడానికి, పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడానికి నాణ్యమైన మానవ వనరుల అవసరం కీలకంగా మారింద న్నారు. ఇండస్ట్రియల్, ఇన్నోవేషన్, స్టార్ట్ అప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వాటి డిమాండ్ లను తీర్చేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి తెలంగాణ రాష్ట్రానికి తప్పనిసరి మంజూరు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014, సెక్షన్ 93 ప్రకారం అపాయిం టెడ్ డే నుంచి 10 ఏళ్ల వ్యవధిలో వారసత్వ రాష్ట్రాల పురోగతి, స్థిరమైన అభివృద్ధి కోసం షెడ్యూల్ 13లో పేర్కొన్న విధంగా తెలంగాణలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



# వరంగల్ తూర్పులో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే. కొండా దంపతుల లక్ష్యం-మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే కొండా దంపతుల లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారు హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరిం చారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ కొండా మురళి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు గారు మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చుని, ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం కలిగిందని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపితే చట్టబద్ధత కల్పించకుండా ప్రజలను మభ్యపెట్టడానికి ధర్నాలు చేస్తున్నా రన్నారు బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు బీసీలపై ప్రేమ ఉంటే వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్ బిల్లుకు



చట్టబద్ధత కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి డిమాండ్ చేశారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వండి.

## -జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్. -బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం.

## - వివిధ విభాగాలకు సంబంధించి 109 దరఖాస్తుల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజావాణి వినతుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) సందర్భం గా బల్దియా ప్రధాన కార్యాల యం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అట్టి సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరిస్తూ వినతులు పెండింగ్ లో ఉండకుండా చూడాలని అన్నారు.ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.

1.ఇంజనీరింగ్....22
2.హెల్త్ సానిటేషన్.....09
3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...12
4.టౌన్ ప్లానింగ్...52
5.మంచినీటి సరఫరా.......07
6.హార్టికల్చర్........01
7. ఎలక్ట్రికల్.....06

మొత్తం = 109

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్ రవీందర్ రాడేకర్ వెటర్నరీ



వైద్యులు డా. గోపాల్ రావు హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కలిసిన జిల్లా కలెక్టర్.

## ఎన్ ఐ టి లో పూలమొక్క అందజేత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను సోమవారం హన్మకొండ లోని ఎన్ ఐ టి అతిథి గృహంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు.మాన్ సూన్ అప్రమత్తత చర్య ల నేపథ్యం లో బల్దియా పరిధి లో చేపడుతున్న విధానాలను పరిశీలించడానికి నగరానికి చేరుకున్న విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కలెక్టర్ కలిశారు.అ నంతరం బల్దియా ప్రధాన కార్యాలయం లో మాన్ సూన్ అప్రమత్తత పై వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో స్పెషల్ సి ఎస్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.



# సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ నీలగిరి వార్త.**

రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను వరంగల్ ఎన్ఐటి వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి స్వాగతం పలికారు.



# ఉర్సు వినాయక నిమర్జనం ప్లాట్ఫారం నిర్మాణంలోనే లోపాలు

## లోపాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్మార్ట్ సిటీ పథకం కింద మంజూరైన కోట్లాది రూపాయల నిధులతో నిర్మాణం తలపెట్టిన ఉర్సు వినాయక నిమజ్జనం ప్లాట్ఫామ్ కృంగిపోయిందని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు సోమవారం రోజున కార్పొరేటర్ మరుపల్ల రవి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఉర్సు చెరువు వద్ద తలపెట్టిన వినాయక ప్లాట్ఫారంను సందర్శించి పరిశీలించినారు గత మూడు సంవత్సరాల క్రితం తలపెట్టిన వాటర్ స్టోరేజీ నిమజ్జన ఫ్లాట్ ఫామ్ ఇప్పటికే కుంగిపోయిందని నిమజ్జనంనకు పనికిరాకుండా ఉందని ఆయన అన్నారు కోట్లాది రూపాయలతో తలపెట్టిన స్మార్ట్ సిటీ పనులను అధికారులు ఏనాడు నిర్మాణ పనులను పరిశీలించలేదని గట్టిగా వర్షం కురిసినచో వాటర్ స్టోరేజీ తెగిపోయే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే వాటర్ స్టోరేజీ కట్ట తెగిపోయి చివరి అంచుల్లో ఉందని ప్లాట్ఫారం ఎప్పుడు కూలి పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు ఇప్పటికైనా మేయర్ కమిషనర్ లు స్పందించి వెంటనే ప్లాట్ఫారం పనులను ప్రారంభించాలని కాంట్రాక్టర్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఇట్టి పరిశీలనలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరుపల్ల గౌతం పోలే పాక రాజన్ బాబు శెట్టి మోహన్ గజ్జి సాంబయ్య కుండె రాజు అన్న శ్రీనివాస్ కోరే సాంబమూర్తి నామాల రాజు దాసరి రాజు నామాల అరవింద్ అప్రోజు సమ్మక్క విజయ లు ఉన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## ఇందిరమ్మ నమూనా ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మంచిన ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా నమూనా ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకుండా లబ్ధిదారులను ప్రోత్సహించాలని, అలాగే ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపులు జరిగే విధంగా చూసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు.అనంతరం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిందూర హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ డిఈ, ఏఈలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాముఖ్యత ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ నీలగిరి వార్త.

జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇంచార్జ్ డిఈవో పింకేష్ కుమార్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షి యల్ విద్యాసంస్థల ప్రగతిని ప్రిన్సి పాల్స్, స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల పని తీరు, నిర్వహణ, పాఠశాలలో నెలకొన్న సమస్యలు, ఏర్పాటు చేయాల్సిన వసతులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి.అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో తప్పనిసరిగా సిసి కెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలి.జఫర్ గడ్, స్టేషన్ ఘనపూర్ కేజీబీవీ, మాడల్ స్కూల్స్ కి అప్రోచ్ రోడ్లను నిర్మాణం చేయాలి. హన్మకొండ హంటర్ రోడ్డులో ఉన్న ధర్మసాగర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలను వెంటనే వేరే భవనానికి మార్చాలి.అన్ని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వాటర్ హీటర్స్ ను ఏర్పాటు చేయాలి.అన్ని రెసిడెన్షి యల్ పాఠశాల ఆవరణలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలి. వంట గదులను శుభ్రంగా ఉంచుకోవాలి, నాణ్యమైన కూరగాయలు, కోడి గుడ్లు, పప్పులు సరఫరా చేసుకోవాలి. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎక్కడా రాజీ పడవద్దు.ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకూడదు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.ఏ ఒక్క విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదు. ప్రతీ విద్యార్థి పై వ్యక్తిగత పర్యవేక్షణ ఉండాలి. విద్యార్థులకు మంచి ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలి.ప్రిన్సిపాల్స్ అందరూ మంచి ఫలితాలు సాధించాలి. పాఠశాలలో సమస్యల పరిష్కారానికి ప్రతీ మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించుకుందాం. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా డిఈవో వాసంతి, ఎంఈవోలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్స్, ఇతర విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన. సింగరేణి కాలరీస్ అంబులెన్స్ డ్రైవర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు అశోక జంక్షన్ పరిసరాల్లో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సింగరేణి కాలేజిస్కు సంబంధించిన అంబులెన్స్ డ్రైవర్ ని ట్రాఫిక్ పోలీసులు పరీక్ష చేయగా, సదరు అంబులెన్స్ డ్రైవర్ సైతం మద్యం సేవించి వాహనం నడపటం తో ఒక్కసారిగా ట్రాఫిక్ పోలీసులు కంగుతిన్నారు. ప్రమాదం లో వున్న వారిలో చికిత్స కోసం హాస్పటల్ తరలించాల్సిన అంబులెన్సు డ్రైవర్ సూరపాక ప్రశాంత్ మద్యం సేవించి వేగంగా అంబులెన్సు నడపటం ద్వారా ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగేవోని ఒక్కసారిసారిగా ట్రాఫిక్ పోలీసులు దీనితో అంబులెన్స్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సి. ఐ సీతారెడ్డి తెలిపారు.

## విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కలిసిన బల్దియా కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను హన్మకొండ లోని ఎన్ ఐ టి అతిథి గృహంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. మాన్ సూన్ అప్రమత్తత చర్యల నేపథ్యం లో నగరం లో చేపడుతున్న చర్యలను పరిశీలించడానికి నగరానికి చేరుకున్న విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కమిషనర్ కలిశారు.



## వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమాయత్తం కావాలి

### రాష్ట్ర రెవెన్యూ విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో అరవింద్ కుమార్ వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి లతో కలసి గ్రేటర్ వరంగల్ నగరంలో వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పుడు నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించక పోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో పనిచేయాలన్నారు. నగరంలోని ప్రధాన నాలల స్థితిగతులు, పూడికతీత పై సమీక్షిస్తూ వరద నీరు నిలువకుండా నాలాల్లోకి పంపేలా ముందస్తుగా పనులు చేయాలన్నారు. బయటి నుంచి వచ్చే వరద నీటిని దారి మళ్లించేలా చూడాలని, జిల్లాలో బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించ బడే డిఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలో 6 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అత్యవసత్యవసర పరిస్థితుల్లో ఈ బృందాలను వినియోగించుకోవాలని అన్నారు. దీంతో పాటుగా ఆపద మిత్ర వాలంటీర్ల సేవలు కూడా ఉపయోగించుకోవాల న్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్ల కార్పొరేటర్లు, సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు వచ్చే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లా డుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొని ఉంటే సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతా లకు తరలించుకోవచ్చునని అన్నారు. నగరం వరద ముంపు నివారణకు తీసుకొంటున్న ముందస్తు చర్యల విషయంపై హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద, కమిషనర్ చాహత్ బాజ్ పాయి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ కు వివరించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నయీమ్ నగర్ నాలా,, రాజాజీ నగర్ కల్వర్టు, ప్రెసిడెంట్ పాఠశాల నుండి నయీమ్ నగర్ వరకు రిటర్నింగ్ నిర్మించిన రిటైనింగ్ వాల్, జవహర్ నగర్, సమ్మయ్య నగర్, భద్రకాళి చెరువు ఎఫ్ టి ఎల్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు రవిందర్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్, డిఆర్ ఎఫ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ జిల్లా జూడు అసోసియేషన్ ఆధ్వర్యంలో. సబ్ జూనియర్ క్యాడేట్ విభాగంలో రాష్టస్థాయి జూడో పోటీలకు ఆహ్వానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమావారం రోజున వరంగల్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్-జూనియర్, క్యాడెట్ విభాగంలో రాష్ట్ర స్థాయి జూడో పోటీలు వరంగల్లోని కెమిస్ట్ భవన్ నందు నిర్వహించబడును అని తెలంగాణ జూడో అసోసియేషన్ అధ్యక్షులు భైరబోయిన కైలాష్ యాదవ్ తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు 33 జిల్లానుండి క్రీడాకారులు పాల్గొంటారు వారు వారి యొక్క జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ఒరిజినల్ వెంట తీసుకొని రావాలని సబ్-జూనియర్ విభాగంలో పాల్గొనే బాలబాలికలు 2011,2012,2013 సంవత్సరంలో జన్మించి ఉండాలి. సబ్ -జూనియర్ బాలురు : -30,-35,-40,-45,-50,-55,-60, 66o66 కేజీలు. సబ్ -జూనియర్ బాలికలు: -28,-32,-36,-40,-44,-48,-52,-57,o57 కేజీలు ఉండవలెను. క్యాడెట్ విభాగంలో పాల్గొనే బాలబాలికలు 2008, 2009, 2010 సంవత్సరరంలో జన్మించి ఉండాలి. క్యాడేట్ బాలురు : -50,-55,-60,-66,-73,-81,-90,o90 కేజీలు క్యాడేట్ బాలికలు: -40,-44,-48,-52,-57,-63,-70,o70 కేజీలు ఉండవలేయును అని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపిక పోటీలు ఆగష్టు నెల 5,6, తేదీలలో వరంగల్ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ అంతర్ జిల్లాల సబ్- జూనియర్ క్యాడేట్ పోటీలు వరంగల్ నగరంలోని కెమిస్ట్రీ భవన్ పోచ్చమ్మ మైదాన్ నందు జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజనము ఉచిత వసతి పార్టిసిపేషన్ రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్ తో పాటు మెడల్స్ ఈ రాష్ట్రస్థాయి క్రీడలలో మంచి ప్రదర్శన అందించిన క్రీడాకారులకు బారులకు ప్రతాపరుద్ర అవార్డు బాలికలకు రాణి రుద్రమదేవి అవార్డుల తో పాటు బాలబాలికలకు ఛాంపి యన్షిప్ బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వారాజు కుమారస్వామి, కెమిస్ట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఇట్టబోయిన రమేష్ యాదవ్, వరంగల్ కూరగాయల మార్కెట్ కమిటీ గులాం సర్వర్ మున్నా, రాష్ట్ర సంఘం బాధ్యులు సి యాచ్. సోమరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దుపాకి సంతోష్ కుమార్ కార్యవర్గ సభ్యులు సోమ రాజు కోచ్లు తుమ్మల భాస్కర్, క్రీడా అభిమానులు దాసారపు సారయ్య, వల్లెం సుధాకర్, ఏ.రాజు, మణికంఠ వి. సాయికుమార్, ఉదయ్ కుమార్, రాకేష్, భరద్వాజ్, రోహిద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## హనుమకొండ ప్రజావాణి కార్యక్రమానికి 181 అర్జీలు

హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 181అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీలపై కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అప్పటికప్పుడే జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో మొక్కల లక్ష్య సాధనకు కృషిచేయాలి. కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వన మహోత్సవంలో మొక్కల లక్ష్య సాధనకు కృషిచేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు లో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష నిర్వహించారు.2025-26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారీగా వన మహోత్సవంలో నాటాల్సిన మొక్కల లక్ష్యాలు, సాధించిన ప్రగతి పై సమీక్షించి, జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరానికి వన మహోత్సవం లో భాగంగా జిల్లా లక్ష్యం 31 లక్షల 4 వేల 272 కాగా ఇప్పటివరకు 10 లక్షల 87 వేల 11 మొక్కలు నాటి 9 లక్షల 8 వేల 272 మొక్కలకు జియో ట్యాగింగ్ చేసినట్లు, నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేస్తూ వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.5 లక్షల 61 వేల 115 మొక్కలు ఇంటింటికి పంపిణీ చేయబడ్డాయి.ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. సంక్షేమ హాస్టల్ పరిధిలో కిచెన్ షడ్ మొక్కలు, అశోక, బోగేన్విలియన్,ఉసిరి,కరివేప, గోరింటాకు, కదంబ చెట్లు, ముఖ్యంగా అవకాడో తదితర పండ్ల మొక్కలు, వేప, రాల చెట్టు,జమ, సీతాఫలం మామిడి తదితర చెట్లను నాటాలని, కలెక్టర్ పలు సూచనలు చేశారు. మహా నగరపాలక సంస్థ, పురపాలికల ఆధ్వర్యంలో కూడా లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని ఆదేశించారు.తదుపరి నిర్వహించే సమావేశానికి కేటాయించిన లక్ష్యాలను ఆయా శాఖలు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఎఫ్ఓ కృష్ణమాచారి, డిఆర్ఓ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, డి సి ఓ నీరజ, డి డబ్ల్యు ఓ రాజమణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోయినిపల్లి కోదురుపాక విలాసాగర్ దుండ్రపల్లి అంగన్వాడీ కేంద్రాలలో "తల్లి పాల వారోత్సవాలు"

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం2 అంగన్వాడీ కేంద్రం మరియు కోదురుపాక 1 మరియు 4 వ సెంటర్ విలాసాగర్ 3వ సెంటర్ దుండ్రపల్లి అంగన్వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో జరిగినవి బోయినిపల్లి లో గర్భిణీలకు శ్రీమంతం 2 సంవత్సరాల దాటినా పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు అంగన్వాడి టీచర్ భవాని కొదురుపాక టీచర్లు పద్మ చంద్రకళ విలాసాగర్ టీచర్ లక్ష్మిబాయి దుండ్రపల్లి సరిత బోయిన్పల్లి హెల్త్ సూపర్వైజర్ హేమలత విలాసాగర్ కార్యదర్శి శ్రీనివాస్ స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ ఆశ వర్కర్లు ఆయాలు గర్భిణీ స్త్రీలు బాలికలు తదితరులు పాల్గొన్నారు






## గ్రామాల్లో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

### వేములవాడ రూరల్ బోయినపల్లి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ బోయినపల్లి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి స్టేషన్ నిర్వహణ పోలీసుల పనితీరు వారికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్ జనరల్ డైరీ స్టేషన్ రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసులపై క్షుణ్ణంగా రివ్యూ చేసి పలు సూచనలు చేసిన ఏఎస్పీ ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ ని అమలు చేస్తూ నిఘా పెంచాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికలకు అధికారులు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలన్నారు అధికారులు సిబ్బంది తరచు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సస్పబంధలు కొనసాగించాలని గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు పోలీస్ స్టేషన్ల పరోధిలోని రౌడీ షీటర్లు హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ప్రతి రోజు వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు అనంతరం స్టేషన్ల ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటారు ఏఎస్పీ వెంట వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఎస్ఐలు రాజా కుమార్ అంజయ్య పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు








## నిజామాబాద్ శివారులో ఇద్దరు గొర్రెల దొంగలను పట్టుకున్న పోలీసులు

### ఎస్సై ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బందిని అభినందించిన సీఐ వెంకటేశ్వర్లు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ శివారులో గొర్రెల దొంగతనం చేసే నిందితులను పట్టుకోవడంలో పోలీసులు కీలక పాత్ర పోషించారు సోమవారం కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బండి అశోక్ కెంగర్ల చందు అనుమానాస్పదంగా ఫ్యాషన్ ప్రో వాహనంపై ప్రయాణిస్తున్న విషయాన్ని గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు విచారణలో వారు ఇటీవల ఇల్లంతకుంట చందుర్తి కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి రెండు గొర్రెలు రెండు గొర్రె పిల్లలు ఒక పొట్టేలు మరియు వారు ఉపయోగిస్తున్న ద్విచక్రవాహనం (ఏపీ 10 ఏ ఎస్ 2910)ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి గురైన మొత్తం విలువ సుమారు రూ. 48,000గా అంచనా వేశారు. అలాగే మిగిలిన గొర్రెలను పత్రి నర్సింహులు అనే వ్యక్తికి రూ. 50,000కు అమ్మి ఆడబ్బును స్వార్థ ప్రయోజనాల కోసం ఖర్చు చేశామని నిందితులు వెల్లడించారు ఈ దొంగతనం కేసు ఛేదనలో చురుకుదనాన్ని ప్రదర్శించిన ఎస్ఐ ప్రశాంత్ రెడ్డితో పాటు పోలీస్ కానిస్టేబుళ్లు రవి విశాల్ జగన్‌లను చందుర్తి సర్కిల్ సిఐ జి.వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు.



## మాస్టర్ ఉప్పుల పవన్ రాజ్ కి మార్షల్ ఆర్ట్స్ కరాటే బాలప్రవీణ్ అవార్డు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

లలిత కళా సమాఖ్య సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ వారు స్వాతంత్ర్య దినోత్సవ సువర్ణ కంకణ అవార్డుల సంబరాలు 3వ తేది ఆగస్టు ఆదివారం వేదిక త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి అవార్డ్ అందించారు నేషనల్ గ్రాండ్ చాంపియన్షిప్ గెలుపొందిన సందర్భంగా మరియు బాల ప్రవిణ అవార్డు గ్రహీత ఉప్పుల పవన్ రాజ్ ను సోమవారం రోజున ప్రభుత్వ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భగవంతరావు నగర్ లో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఉప్పుల పవన్ రాజ్ ను శాలువా కప్పి సన్మానించారు అభినందించారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోయినేని బాలయ్య గౌరవ అధ్యక్షుడు నామాల పోశెట్టి ఉపాధ్యక్షుడు ఉప్పుల దేవరాజు నామాల లక్ష్మీ రాజం నేరేళ్ళ శ్రీధర్ తోట రాజు ముప్పిడి శ్రీధర్ ఎర్రం ఆగయ్య పాల్గొన్నారు



## అనుపురం చింతలఠాణా అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం చింతలఠాణా గ్రామలలో సీడీపీఓ సౌందర్య సుప్రవైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు నాంపల్లి సెక్టర్ అంగన్వాడి కేంద్రం అనుపురం1 లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు అంగన్వాడీ టీచర్ ఉజ్వల ఆద్వర్యంలో గర్భవతులకు బాలంతలకు కిశోర బాలికలకు మరియు మహిళలలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది కార్యకమం నిర్వహిచండం జరిగింది పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఏం ఆశా వర్కర్ ఆంగన్వాడి టీచర్లు ఉజ్వల విమల చింతలఠాణా అంగన్వాడీ టీచర్ శ్యామల ఏఎల్ఏంఎస్సీ కమిటి సభ్యురాలు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గోనడం జరిగింది



## శాత్రాజుపల్లిలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత ఆదేశాల మేరకు డాక్టర్ దివ్యశ్రీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిపారు. కార్యక్రమంలో 135 మందిని పరిశీలించగా 10 మంది నుంచి తెమడ నమూనాలు సేకరించడంతో పాటు, 17 మందిని ఎక్స్‌రే కోసం స్థానిక ఏరియా హాస్పిటల్‌కు పంపించారు. పలువురికి ఉచితంగా ఔషధాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎచ్‌పీ డాక్టర్ స్వప్న లత ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు రాజయ్య టీబీ సూపర్వైజర్ గంగాధర్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని సేవలందించారు.



## వేములవాడ పట్టణం పలు అంగన్వాడీ సెంటర్ల లో తల్లిపాల వారోత్సవాలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మార్కండేయనగర్ గాంధీనగర్ బద్దిపోచమ్మ వీధిలో ఐసీడీఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సుప్రవైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు పర్యవేక్షణలో జరిగిన "తల్లిపాలు వారోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలోని తల్లులు పాలిచ్చే స్త్రీలు తల్లి పాల ప్రాముఖ్యతను చెప్పడం కొలొస్ట్రమ్ (మొదటి పాలు) యొక్క వివరణ మరియు దానిలో విటమిన్లు (ఏడిఈకే) మరియు రోగనిరోధక శక్తి కోసం ప్రతిరోధకాల సమృద్ధిగా ఉంటుంది శిశువులకు మొదటి ఆరు నెలలు నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచన అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి శ్రీవాణి మునేమ్మ ఆశా వర్కర్లు తల్లులు గర్భిణీ స్త్రీలు ఆయాలు బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ నుంచి ఢిల్లీ బీసీ గర్జనకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం మరియు అర్బన్ ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు ఈ నెల 6వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ గర్జన కార్యక్రమానికి ఆదివారం ఉదయం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీకి బయలుదేరారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకట స్వామి అర్బన్ రూరల్ కాంగ్రెస్ అధ్యక్షులు వకలాభరణ శ్రీనివాస్ పిల్లి కనకయ్య జిల్లా కార్యదర్శి కూరగాయల కొమురయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు బీసీ హక్కుల సాధనలో భాగంగా ఢిల్లీ ప్రయాణం ప్రారంభించారు బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ హక్కుల కోసం కేంద్రాన్ని ఆందోళనకు లోనుచేయాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొననున్నారు.




## నాగుల మల్లయ్య ఆనాడు బీసీల కోసం కొట్లాడారు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో బీసీ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు డిల్లీలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు మూడు రోజుల పాటు వివిధ రూపాయల్లో విజ్ఞాపనలతో పాటు నిరసనగా తెలుపనున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్లలో వెల్లడించారు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నాగుల మల్లయ్య స్మారక పురస్కార అవార్డును పొందిన చేనేత కళాకారుడు వెల్తి హరిప్రసాద్ కు అవార్డును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మాట్లాడుతూ నాగుల మల్లయ్య ఆనాటి కాలంలోనే బీసీల కోసం అనేక పోరాటాలు చేశారని బీసీలు రాజకీయంగా ఎదగాలని ఎన్నో కార్యక్రమాలు చేశారని అన్నారు గత 38 సంవత్సరాల నుండి వారిని స్మరించుకుంటూ వారి పేరు మీద వివిధ కళారంగాలలో ప్రావీణ్యం సాధించిన వారికి పురస్కారాలు అందజేయడం పట్ల వారి కుటుంబ సభ్యులను అభినందించారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రంలో సై అంటూనే కేంద్రంలో నై అంటున్న బిజెపి నాయకుల వైఖరిపై మండిపడ్డారు. తెలంగాణలో రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని అసెంబ్లీలో ఆమోదింప చేసి నైన్త్ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని కాలయాపన జరుగుతుండడంతో ఆర్డినెన్స్ తీసుకువచ్చిన ఆమోదింప చేయలేదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు ఇచ్చట సిరిసిల్ల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఈనెల 6 న కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మూడవ జిల్లా మహాసభ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి సిపిఐ కార్యాలయంలో సోమవారం రోజున సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమన్న హాజరై మాట్లాడుతూ ఈనెల 6 తేదీన కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మూడవ జిల్లా మహాసభ కామారెడ్డి పట్టణం కేంద్రంలో మున్నూరు కాపు సంఘం వీక్లీ మార్కెట్ జరుగుతాయని ఆయన అన్నారు. ఈ జిల్లా మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి. కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే. మరియు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ. సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి, ప్రముఖ న్యాయవాది ఈ మూడో మహాసభలకు హాజరవుతారని ఆయన అన్నారు. ఈ మహాసభలు దేశంలో రాష్ట్రంలో లౌకిక శక్తులను ఏకం చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని శ్రీకారం చుట్టడానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పెరుగుతున్న దొరలకు వ్యతిరేకంగా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరుపేద మధ్యతరగతి సంబంధించిన బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే రవాణా రంగం అడవి ఖనజ సంపద సింగరేణి వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు సిపిఐ గ్రామ కార్యకర్తలు సానుభూతిపరులు జిల్లా ప్రజలు సహకరించాలని 6వ తేదీన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి మున్నూరు కాపు సంఘానికి చేరుకోవడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలు విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమన్న గారు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్ జిల్లా నాయకులు జి మల్లేష్ ప్రవీణ్ నరేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎమ్మిగనూరు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడిగా బనవాసి బి. బసిరెడ్డి నియామకం

**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (ఆగష్టు 4)**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షుడిగా బనవాసి బి. బసిరెడ్డి నియమితులైనట్టు పార్టీ కేంద్ర కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. ఈ నియామకం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక మార్గ దర్శకత్వంలో, పార్టీ సీనియర్ నాయకుడు బుట్టా శివ నీలకంఠ పర్యవేక్షణలో, రాష్ట్ర యువ జన విభాగ ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్ సమన్వయంతో జరిగింది. ఈ సందర్భంగా బసిరెడ్డి స్పందిస్తూ, "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నన్ను ఈ కీలక పదవికి ఎంపిక చేయడం గర్వకారణం. నా ఎంపికను నమ్మకంగా మార్చి, పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ యువతలో చైతన్యంగా విస్తరించేందుకు పూర్తి నిబద్ధతతో పని చేస్తాను. నాకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన మా మండల నాయకులకు, కార్యకర్తలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని తెలిపారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగ అధ్యక్షుడిగా రామకృష్ణ గౌడ్ నియామకం

**యెమ్మిగనూరు నీలగిరి వార్త (ఆగష్టు 4)**



డిజిటల్ పోరాటానికి ధీశాలి సిద్ధం మాటలే తూటాలై గెలిపించే నాయకుడికి పార్టీ బాధ్యత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ రంగంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి వ్యాప్తి చేయడంలో, అపప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టడంలో కీలకపాత్ర పోషిస్తున్న సోషల్ మీడియా విభాగానికి ఎమ్మిగనూరు మండలంలో నాయకత్వ బాధ్యతను రామకృష్ణ గౌడ్ అప్పగించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి విడుదలైన అధికారిక ప్రకటన ద్వారా ఈ నియామకం ప్రకటించబడింది.

ఈ నియామకం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన డా. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక మార్గదర్శకత్వంలో, పార్టీ సీనియర్ నాయకుడు బుట్టా శివ నీలకంఠ పర్యవేక్షణలో, రాష్ట్ర సోషల్ మీడియా విభాగ సమన్వయకర్తల సమ్మతితో జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ "ఈ బాధ్యత కేవలం ఒక పదవి కాదు, నా పార్టీపై, మా నాయకుడిపై నాకున్న అంకితభావానికి ఇచ్చిన గుర్తింపు. సోషల్ మీడియా అనే శక్తివంతమైన వేదికను ఉపయోగించి ప్రజల్లోకి జగనన్న పాలన యొక్క నిజాలను, ఆచరణాత్మకమైన సంక్షేమ పథకాల ఫలితాలను స్పష్టంగా చాటి చెప్పేలా నా చర్యలు ఉంటాయి. ప్రతి పోస్టు, ప్రతి మెసేజ్ పార్టీ పరువు, ప్రజల నమ్మకాన్ని ప్రతిబింబించేలా ఉంటాయి. అతను ఇంకా చెప్పారు "అబద్ధ ప్రచారాన్ని ఖండించడంలో నేను వెనక్కి తగ్గను. నిజం కోసమే నా వాక్చాతుర్యం. డిజిటల్ యుద్ధంలో మా పార్టీ ముందు వరుసలో నిలబడేలా, సోషల్ మీడియా విభాగాన్ని సమర్థవంతంగా నడిపిస్తాను. నాపై ఈ బాధ్యతను పెట్టిన పార్టీ అధిష్ఠానానికి, మా నేతలైన బుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ ఎల్లప్పుడూ నాకు తోడుగా ఉండే కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రామకృష్ణ గౌడ్ నియామకాన్ని జిల్లా, మండలస్థాయి నేతలు, కార్యకర్తలు హర్షాతిరేకాలతో స్వాగతించారు. "ఇది కేవలం నియామకం కాదు%ొ% వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ శక్తికి ఒక దిక్సూచి లాంటి నిర్ణయం" అని వారు పేర్కొన్నారు.

## తాళ్లపూడి లో వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న పిక్కి నాగేంద్ర

**కొయ్యూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి 65 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అవినీతి కుంభకోణాలతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేసిందని, నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశం ఆర్థిక వ్యవస్థలో నాలుగో స్థానంలో నిలవడంతో పాటు సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అన్నారు. భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల పాలనపై వికసిత్ భారత్ కార్యక్రమాన్ని తాళ్లపూడి మండలం తాళ్లపూడిలో పట్టణంలో భారత్ వికాసిత్ పోస్టర్ను ఆవిష్కరించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రం అందజేశారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పేదరికం నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు, భారతదేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని, 11 సంవత్సరాల భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పాలనలో ఎన్నో విజయాలను సాధించామని, రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు బోడపాటి ముత్యాలరావు కొవ్వూరు కౌన్సిలర్ పిల్లల మర్రి మురళీకృష్ణ తాళ్లపూడి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ గోకవరం జితేందర్ రవి కిలాని వెంకటరమణ నక్క వెంకటేశ్వరరావు బట్టు రమేష్ మరపట్ల వివేకానంద ప్రగడ సత్యనారాయణ పాల్గొన్నారు



## వెనుకబడిన విద్యార్థులకు ఆర్థిక చేయూత

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



ఆర్యవైశ్యుల్లో ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త, సివేల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు ముందుకు వచ్చారని అనకాపల్లి వాసవి జిల్లా గవర్నర్ కె పూర్ణిమ, అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్ శ్రీను సోమవారం తెలిపారు. అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ కోరిక మేరకు టెన్త్ ఇంటర్ ఐటిఐ పాలిటెక్నిక్ డిగ్రీ ఇంజనీరింగ్ చదవాలనుకునే విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తారని తెలిపారు. 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు మాత్రమే పదివేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా తో ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో, ఆదాయధ్రువపత్రాలు కళాశాల ఐడెంటి కార్డుతో 9281491009, నెంబరు కి ఈనెల 20వ తేదీల్లోగా అందజేయాలని సూచించారు.

## సమస్యల పరిష్కారం కోసమే పిజిఆర్ఎస్ ఆర్డీవో రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రజల సమస్యలకు సకాలంలో పరిష్కారం అందించడం కోసమే పిజిఆర్ఎస్ ముఖ్య ఉద్దేశం అని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. సోమవారం నిర్వహించిన"మీ కోసం %-% పీజీఆర్ఎస్" వేదికలో పొందిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని, డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా కార్యక్రమంలో హాజరై సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఈ వేదిక ద్వారా మొత్తం 13 అర్జీలు స్వీకరించామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారుల సమన్వయంతో వేగంగా పరిష్కరించేందుకు ప్రతివారం రెండు రోజులు శాఖల వారీగా సమావేశాలు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, సమస్య పరిష్కారానికి కట్టుబడి పని చేస్తామని పేర్కొన్నారు. తోగుమ్మి లో ప్రభుత్వ భూమి స్థలాలు కబ్జా నివారణకు, భూములు రీ సర్వే కొరకు ఆగిపోయిన గృహ నిర్మాణం కోసం ఒంటరి మహిళ పెన్షన్ ఇప్పించాలని, పలు సమస్యలపై విజ్ఞప్తిలు అందాయని ఆర్టీవో రాణి సుస్మిత తెలిపారు వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## దశాబ్దాల కల నెరవేరిన వేళ

**ముంచంగిపుట్ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలం లోని సుజజన కోట పంచాయితీ శివారు గొడుగులు పుట్టు గ్రామానికి మంజూరైన బీటి రోడ్డు పనులను సోమవారం సుజన కోట పంచాయితీ సర్పంచ్ వెంగడ రమేష్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గొడుగులపుట్టు, జంగంపుట్టు గ్రామలకు రహదారి సౌకర్యం లేకపోవడం వలన యేళ్ల తరబడి కష్టాలు ఎదుర్కొంటు రెండు గ్రామల ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యే వారని గుర్తు చేసారు. ఈ రహదారి నిర్మాణ పనులు ప్రారంభించడం చాలా సంతోషకరమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంగడ రమేష్,ఎంపిటిసి సుబ్బలక్ష్మి, పెదగూడ పంచాయతీ సర్పంచ్ మండి బాబు రావు, ఎంపీటీసీ తమర్భ గణపతి ,ఉపసర్పంచ్ రుక్మిణి, వైసీపీ కార్యకర్తలు సీసా రాధాకృష్ణ ,బహుబలేంద్ర కఘుపతి,లక్మన్ రావు, గ్రామస్థులు మహేష్ , బలరాం పాత్రో,జగన్నాధ్ పాత్రో లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## నీరు అందక ఎండుతున్న పంటలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పంట పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతిని కలిసి వినత పత్రం అందజేసిన పైడిమెట్ట ఎత్తిపోతల పథకం చైర్మన్ ముళ్ళపూడి రామచంద్ర మూర్తి, వైస్ చైర్మన్ గన్ని సత్తిబాబు కమిటీ సభ్యులు తాళ్లపూడి మండలం తాడిపూడి లో ఉన్న పైడిమెట్టఎత్తిపోతల పథకం లో గత నెల 27వ తారీకు రాత్రి ట్రాన్స్ఫారం కాలిపోయింది. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 5 వేల ఎకరాలకు నీరు అందుతుంది ట్రాన్స్ఫారం కాలిపోవడం వల్ల పంట పొలాలకు నీరు అందించలేకపోతున్నారు వరుణుడు కరుణించక కాల్వ ద్వారా నీరు రాక సాగు చేస్తున్న పంటలు నీరు అందక ఎండిపోతున్నాయి ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని పంటలకు నీరు అందించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పైడిమెట్టఎత్తిపోతల పథకం చైర్మన్ ముళ్ళపూడి రామచంద్ర మూర్తి, వైస్ చైర్మన్ గన్ని సత్తిబాబు కమిటీ సభ్యులు మండ గోవిందరాజు, వీరమల్ల బంగారాజు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి ప్రశాంతికి వినతి పత్రం అందజేశారు. నీరందకా వేసిన పంటలు ఎ%శీ%డి పోతున్నాయని కలెక్టర్ కి విషయాన్ని తెలియజేశారు. కలెక్టర్ ఇరిగేషన్ ఈఈ కి ఈ విషయాన్ని తెలియజేశారు అని తొందరలోనే కొత్త ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారని చైర్మన్ ముళ్ళపూడి రామచంద్రమూర్తి తెలిపారు.



## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కంచాలు గ్లాసుల పంపిణీ

**అనంతగిరి/ పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అనంతగిరి మండలం పినకోట ప్రభుత్వ మోడల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఎస్. వి. ఎల్. ఎన్. వాకర్స్ క్లబ్, సింహాచలం, విశాఖపట్నం వారు విద్యార్థులకు స్టీల్ కంచాలు, గ్లాస్, కప్ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు కోరిక మేరకు తాము విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చామని వి. ప్రకాశరావు (రిటైర్డ్ తహసీల్దార్ ) తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులుతో పాటుగా తల్లిదండ్రులు భాద్యత తీసుకోవాలని అయన కోరారు. భవిష్యత్ లో తాము పినకోట పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపరుచుటకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ప్రకాశరావు విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. అదే విధంగా పాఠశాలలో నిరూపయోగంగా ఉన్న మంచినీటి శుద్ధి యంత్రం వినియోగంలోకి తీసుకొని వచ్చేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానని అయన హామీ ఇచ్చారు. అనంతరం క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మురళి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతం ఐన పినకోట గ్రామం సందర్శించి ఇక్కడ విద్యార్థులకు తమవంతు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉన్నదని, భవిష్యత్ లో మరింత సహాయం చేయడానికి ముందుకు వస్తామని ఆయన పేర్కొన్నారు. మరో రిటైర్డ్ ఎం. ఆర్. ఓ. సత్యనారాయణ మాట్లాడుతూ పినకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి తమవంతు సహకరిస్తామని అయన పేర్కొన్నారు. అనంతరం క్లబ్ అడ్వైసర్ రామకృష్ణ, ఎన్. ఎస్.టీ. ఎల్. టెక్నికల్ ఆఫీసర్ (రిటైర్డ్ ) కనికిరెడ్డి, రామారావు, వప్పంగి గౌరిశంకర్రావు తదితరులు విద్యార్థుల తల్లిదండ్రులుతో సమావేశం అయ్యారు.. విద్యార్థులకు కావలిసిన అవసరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధుల కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వి. ఈశ్వర్రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది రవికుమార్, , తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, ఫెడరల్ స్ఫూర్తికి లోటు

### తెలంగాణ ఏర్పాటులో ఆయన తోడ్పాటు మరువలేనిది

### శిబూసోరేన్ మృతికి కెసిఆర్ సంతాపం

**హైదరాబాద్,ఆగస్ట్4(నీలగిరి వార్త):**



జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార్ఖండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార్ఖండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపన సమయంలో శిబూ సోరెన్ని హైదరాబాద్లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆహ్వానించుకున్నామని గుర్తు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమానికి ఆయన తెలిపిన సంపూర్ణ సంఘీభావం మర్చిపోలేనిదని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన శిబూ సోరెన్, తాను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి అండగా నిలిచారని కేసీఆర్ తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- సమయంలో కూడా శిబూ సోరెన్ మద్దతుగా నిలిచారని, జార్ఖండ్, తెలంగాణ ప్రజల ఉద్యమ విజయాలు దేశ ఫెడరల్ స్ఫూర్తికి, ప్రాంతీయ, సామాజిక న్యాయానికి దిక్సూచిగా నిలిచాయని కేసీఆర్ తెలిపారు. శిబూ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండడంతో రాష్ట్ర ఏర్పాటు- కోసం ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అనంతర కాలంలో 2022లో జార్ఖండ్లో శిబూ సోరెన్ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తండ్రిని కోల్పోయి దుఃఖ సంద్రంలో మునిగిన వారి కుమారుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్కు, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు

### శిబూసోరెన్ మృతికి కెటిఆర్ సంతాపం

**హైదరాబాద్,ఆగస్ట్4(నీలగిరి వార్త):**

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించిందన్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు. కీలకమైన దశలో తమ ఆందోళనలకు సంఘీభావం తెలపడం మాకు అదనపు బలాన్ని ఇచ్చిందన్నారు. సోరెన్ దార్శనికత, విలువలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని, ఆయన కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 'భారత రాజకీయాల్లో ఒక మహోన్నత వ్యక్తి, గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం కోసం అవిశ్రాంత పోరాట యోధుడు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ఆయన మరణం కేవలం వ్యక్తిగత నష్టం కాదు. ఇది న్యాయం, గుర్తింపు, గౌరవం పట్ల అచంచలమైన నిబద్ధతతో ఏర్పడిన ఒక శకానికి ముగింపును సూచిస్తుంది. తెలంగాణ ఉద్యమ గందోరగోళ పరిస్థితుల్లో అరుదైన దృఢ నిశ్చయంతో మాకు తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్తో ఆయన సంఘీభావం, తెలంగాణ ఆందోళనకు నైతిక ప్రోత్సాహం కీలకమైన సమయంలో మాకు బలాన్ని ఇచ్చాయి. జార్ఖండ్ కోసం ఇదే మార్గంలో నడిచినందున ఆయన తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నారు. తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబం తరపున హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. శిబు దార్శనికత, విలువలు మన సమిష్టి మనస్సాక్షిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# సైయారా విజయం అద్భుతం : మోహిత్ సూరి




ప్రేక్షకులు ఎలాంటి సినిమాలకు ఎలా రియాక్ట్ అవుతున్నారో చెప్పడం కష్టతరంగా మారింది. వంద కోట్ల బడ్జెట్‌తో వచ్చిన సినిమాలను కనీసం పటించుకోవడంలేదు.. ఊహించని విధంగా చిన్న సినిమాలను మాత్రం ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇందుకు నిదర్శనం 'సైయారా'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. దీంతో ఈ చిత్ర దర్శకుడు మోహిత్ సూరి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నా 17ఏళ్ల వయస్సులో మొదటిసారి సెట్‌లో అడుగుపెట్టాను. అలా ఐదేళ్లు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి 22 ఏళ్లకు దర్శకత్వం ప్రారంభించాను. ఇప్పుడు నా వయసు 44 ఏళ్లు. సగం జీవితం సినిమా సెట్‌లలోనే గడిచిపోయింది. అదేంటో తెలీదు కానీ ఆ వాతావరణంలో నేను నాకు నచ్చినట్లు- ఉండగలను. సామాజిక కార్యక్రమాల్లో, ఈవెంట్‌లలో నేను మాములుగా ఉండాలని ప్రయత్నించినా ఇబ్బందిగానే ఉంటుంది. అలాంటి ప్రదేశాల్లో కేవలం దర్శకుడిగా మాత్రమే ఉంటాను. సెట్‌లో మాత్రం అలా కాదు నాకు అక్కడ ఉన్నంత సౌకర్యంగా మరెక్కడా ఉండలేను. జీవితమంతా ఇలానే గడిచిపోవాలని కోరుకుంటున్నాను. నిజజీవితంలో కంటే సెట్‌లోనే స్నేహితులను దక్కించుకున్నాను అని మోహిత్ సూరి తెలిపారు.



# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

## వార్-2 ప్రచారంలో హృతిక్ రోషన్




ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అడ్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్టలు చూసినవారంతా సినిమా -టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్ చేసుకున్న యుద్ధం మరో 10 రోజుల్లో మీ ముందుకురానుందని ఎన్టీఆర్ తెలిపారు.




# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు



'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు- ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం.ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టు-కుంటుందని రజనీకాంత్ అన్నారు.

# టాలివుడ్ కార్మిక సంఘాల సమ్మె

## ఉస్తాద్ భగత్‌సంగ్ షూటింగ్‌కు అంతరాయం

టాలీవుడ్ కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మోగించాయి. రోజు వారి వేతనాలు 30శాతం వరకు పెంచమనడంతో అందుకు ఫిలిం ఛాంబర్ ఒప్పుకోకపోవడంతో సోమవారం నుండి ఫిలిం ఫెడరేషన్ సంఘాలు షూటింగ్స్ చేయకుండా బంద్‌కు పిలుపునిచ్చాయి. దాంతో టాలీవుడ్ లో మీడియం చిన్న సినిమాల షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కానీ బడా నిర్మాణా సంస్థలు మాత్రమే షూటింగ్స్ ను ఆపేది లేదని ఎవరిని లెక్క చేయకుండా షూటింగ్స్ చేస్తున్నాయి. టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థలో ఒక-టైన మైత్రీ మూవీస్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తోంది. సీనియర్ నటీనటుల కాంబినేషన్ లో సీన్స్ ఉండడంతో షూటింగ్ ఆపితే ఎక్కువ నష్టం వస్తుందని భావించి షూటింగ్ చేస్తోంది. వేతనాలు పెంపు కొరకు తెలుగు సినిమా కార్మికులు నేటి నుంచి బంద్ కు పిలుపునివ్వడంతో చేసేదేమి లేక ముంబయి నుండి కార్మికులను తెప్పించి మరి షూటింగ్ నిర్వహిస్తోంది మైత్రి సంస్థ. అన్నపూర్ణ స్టూడియో లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతోంది. ముంబై నుండి కార్మికులు వచ్చారని తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు పవన్ కళ్యాణ్ షూటింగ్ ను అడ్డుకోవడానికి వెళ్లాయి. దానితో అక్కడ ఇరువురి మధ్య వాదనలు చెలరేగాయి. కార్మికులు ఒక వైపు బంద్ చేస్తుంటే ముంబయి నుండి వర్కర్స్ ను ఎలా తీసుకువస్తారు, మన కార్మికులు కష్టం హీరో పవన్ కళ్యాణ్ గారికి తెలియదా అని పవన్ కళ్యాణ్, మైత్రి సంస్థ పై మండి పడుతున్నాయి సినీ కార్మిక సంఘాలు.



# జటాధర ఫస్ట్ లుక్ అదుర్స్

సుధీర్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తేరకెక్కుతున్న ఈ సినిమా లో సుధీర్ బాబుతోపాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్నారు. జటాధర చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తుండగా.. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేయగా. ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. 'జటాధర' మూవీకి సంబంధించిన టీ-జర్ ను ఆగస్టు 8న విడుదల చేయబోతున్నట్లు- అధికారంకంగా ప్రకటించారు . అలాగే ఓ పవర్ ఫుల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ప్రజంట్ ఈ న్యూస్ వైరల్ అవుతుండడంతో సుధీర్ బాబు అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.





# శ్రీవారి సన్నిధిలో కొడుక్కి పేరు

సినీనటుడు కిరణ్ అబ్బవరం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కిరణ్ అబ్బవరం తన సతీమణి రహస్య గోరక్‌తో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడు హనుమ జయంతి రోజు జన్మించాడని, అందుకే హను అబ్బవరం అనే పేరు పెట్టినట్లు- చెప్పారు.

